నల్లగొండ వార్త



16లో...

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 27, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## కాంగ్రెస్ పథకాలకు కౌంటర్‌గా

# రైతులకు ఫించన్ ..! కేసిఆర్ యోచన

- అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రం
- రైతు ఫించన్‌తో మరింత దగ్గర కావాలని



9లో...

# సరిపడా అందని పాఠ్య పుస్తకాలు

## విద్యార్థులకు తప్పని తిప్పలు

- అక్టోబర్ 5 నుంచి ఎస్ఎ-I పరీక్షలు
- పుస్తకాల పంపిణీకి విద్యార్థి సంఘాల డిమాండ్

ప్రభాతవార్త సూర్యాపేట : విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు గడిచింది. 2023-24 విద్యాసంవత్సరంలో పాఠశాలల పునఃప్రారంభం నాటికి సరిపడా పాఠ్యపుస్తకాలు అందచేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోవడంతో చదువులో విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. సిసిఈ పద్ధతిలో ప్రథమ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తప్పనిసరిగా ఉండాలి. ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా పాఠ్యపుస్తకాలను ఉపయోగించాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో నేటికీ సరిపడా పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు. కొందరు విద్యార్థులు గత విద్యాసంవత్సరానికి సంబంధించిన పాత పాఠ్యపుస్తకాలతో సరిపెట్టుకుంటున్నారు.



వివరాలు 2లో..

## ఐటి జాబ్ మేళాకు

# విశేషస్పందన





- 4000 మంది అభ్యర్థులు హాజరు
- టెక్నాలజీపై ఉచిత శిక్షణ
- మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2న ప్రారంభం కానున్న ఐటి హాబ్‌లో ఉద్యోగాల భర్తీకి గాను మంగళవారం తెలంగాణ అకాడమి ఆఫ్ స్కిల్ అండ్‌నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది.

16లో...



## కార్యక్రమాలకు నల్లగొండ ఎమ్మెల్యే

# కంచర్ల అడ్డుపడుతున్నాడు

- అనుచరులతో ఫ్లెక్సీలు తొలగింపు
- అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోండి
- భారీ ర్యాలీతో ఎస్పీకి పిల్లి రామరాజు వినతి



నల్లగొండటౌన్,ప్రభాతవార్త : నల్లగొండ నియోజకవర్గవ్యాప్తంగా నా కార్యక్రమాలకు అడ్డుపడుతూ నా ఫ్లెక్సీలను చించి వేయిస్తూ దాడులకు ఉసిగొలుపుతున్న స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 8వ వార్డు కౌన్సిలర్, ఆర్‌కెఎస్.ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు పిల్లి రామరాజుయాదవ్ మంగళవారం తన అనుచరులతో రామాలయం నుండి ఎస్పీ ఆఫీస్ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి జిల్లా ఎస్పి కె.అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద డిజె వాహనాలను అడ్డుకొని డిజెలను తీసుకెళుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు.

2లో...

## వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో

# తుంగతుర్తికి మహర్దశ

- వంద పడకల ఆసుపత్రి ఏర్పాటులో ఎమ్మెల్యే విశేష కృషి
- నెరవేరనున్న మూడు దశాబ్దాల కల
- ఆరు మండలాల ప్రజలకు అందనున్న వైద్య సేవలు
- అందుబాటులోకి డయాలసిస్, వివిధ రకాల పరీక్షలు





16లో...



# సరిపడా అందని పాఠ్య పుస్తకాలు

మొదటి పేజీ తరువాయి

పుస్తకాల అవసరం ఉన్నందున పాత పుస్తకాలను వినియోగించక తప్పడం లేదు. పలు సబ్జెక్టులకు సంబంధించి పార్ట్-1 పుస్తకాలు రాగా పార్ట్-2 పుస్తకాలు రాలేదు. దీంతో విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలల్లో ముమ్మురంగా తరగతులు జరుగుతున్నాయి. నిర్ణయించిన షెడ్యూల్, విద్యాశాఖ క్యాలెండర్ ప్రకారం సిలబస్‌లు పూర్తి చేయాల్సి వుంటుంది. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యాబోధనలో స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఎఫ్ఎ-1, ఎఫ్ఎ-2 పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు పొందిన మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు కూడా చేశారు. ఎస్ఎ-1 పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 5 నుంచి 11 వరకు ఎస్ఎ-1 పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 12 నుంచి 25 వరకు ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించింది. నేటికీ సరిపడా పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకపోవడం ఎంతమేరకు సమంజసమంటున్నారు. పరిస్థితులను చూస్తే దసరా సెలవుల అనంతరమే మిగిలిన పాఠ్యపుస్తకాలు వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈలోపే ఎస్ఎ-1 పరీక్షలు పూర్తవుతాయి. అక్టోబర్ 5 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఎ-1 పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాల బండిల్స్ కూడా ఆయా మండలాల విద్యాశాఖాధికార్యాలయాలకు చేరినట్లు సమాచారం. జిల్లాకు కేటాయించిన పుస్తకాలు అన్ని నేటికీ రాకపోవడం శోచనీయమని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఎస్ఎంసి సభ్యులు అంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 986 పాఠశాలలున్నాయి. ఈ విద్యాసంవత్సరం 5,79,090 పాఠ్యపుస్తకాలు అవసరమని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకు పార్ట్-1 పాఠ్యపుస్తకాలకు సంబంధించి 4,44,170 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పార్ట్-2కు సంబంధించి 1,34,920 పాఠ్యపుస్తకాలు లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 93,040 పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా రావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వం నోట్‌పుస్తకాలను కూడా ఉచితంగా విద్యార్థులకు అందచేస్తుంది. జిల్లాలో 3,27,600 నోట్‌పుస్తకాలు అవసరమని లక్ష్యంగా నిర్ణయించి అందరికీ పంపిణీ చేశారు. నోట్‌పుస్తకాల పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోలేదు. పాఠ్యపుస్తకాల విషయంలోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. మన ఊరి మన బడి మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు యూనిఫాం, వారంలో మూడు రోజులు రాగి జావ అందచేస్తున్నారు. దసరా కానుకగా ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకం కూడా అమలు చేసేందుకు నిర్ణయించారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలైన సరిపడా పాఠ్యపుస్తకాలు అందించకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. పాఠ్యపుస్తకాల విషయంలో విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లా, మండలకేంద్రాల్లో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికపై పాఠ్యపుస్తకాలను ముద్రించి ఆ విద్యార్థులకు సరిపడా అందచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## కార్యక్రమాలకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల అడ్డుపడుతున్నాడు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ నల్లగొండ నియోజకవర్గంలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు అనేక మంది ప్రజలకు, యువకులకు విగ్రహాలు ఇప్పించారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కూడా విగ్రహాలు ఇప్పించారు. విగ్రహాల వద్దకు పూజా కార్య క్రమాలకు పిలిచినప్పుడు నేను నా కార్యకర్తలతో కలిసి పాల్గొంటున్నాను. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డైరెక్షన్‌లో పోలీసులు అనేక అవాంతరాలు కలిగిస్తూ వినాయక చవితి ప్రారంభమైన నాటి నుండి స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పోలీసు వారు నన్నే టార్గెట్‌గా చేసుకొని అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను నా కార్యకర్తలతో కలిసి 21 సెప్టెంబర్ 2023 గురువారం కనగల్ మండలం దర్వేశిపురం గ్రామానికి వెళ్లినపుడు కనగల్ మండల ఎస్ఐ అంతిరెడ్డి డిజె వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి భయభ్రాంతులకు గురి చేసి కేసులు పెట్టాడని అన్నారు. అంతేగాక ఎస్ఐ నానా బీభత్సం సృష్టించాడన్నారు. మరుసటి రోజు నల్లగొండ డీఎస్పీకి ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 24 రాత్రి 9.30 సమయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డిజె వాహనంతో గందివారిగూడెం రోడ్డులోని నా ఇంటి ముందర వారి అనుచరులతో వచ్చి పది నిమిషాలపాటు నానా హంగామా సృష్టించి వెనుదిరిగి వెళ్లిపోయాడని, కనీసం అక్కడ ఏ వినాయకుని దగ్గర కూడా దిగిన దాఖలాలు లేవని కావాలని నా ఇంటి ముందుకు వచ్చి బీభత్సం సృష్టించాడన్నారు. ఈ విషయమై స్థానిక వన్‌టౌన్ సిఐ సత్యనారాయణకి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని, ఒకసారి ఫోన్ ఎత్తి ఏందయ్య నీ గోల, నీ బాధ ఏమైనా ఉంటే రాతపూర్వకంగా ఇవ్వమని అగౌరవంగా మాట్లాడారని ఇది వరకు కూడా ఎన్నిసార్లు లిఫ్ట్ చేసినా సిఐలిఫ్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 25న సాయంత్రం గొల్లగూడ పెద్దబండలో వినాయక విగ్రహం వద్దకు నేను వెళ్లినపుడు అక్కడ యువకులు డిజె ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక పోలీసులు అక్కడకు వచ్చి డిజె వాహనాన్ని తీసుకు పోయారన్నారు. అదేవిధంగా గణేష్ శోభాయాత్రకు సంబంధించి అందరు నాయకులు కట్టినట్లుగానే నేను కూడా నల్లగొండ పట్టణంలో ఫ్లెక్సీలు కట్టడం జరిగిందన్నారు. ఫ్లెక్సీలు కడుతున్న సమయంలో కూడాటు టౌన్ ఏఎస్ఐ ప్రవీణ్ పర్మిషన్ ఉందా.. ఎవరు కట్టమన్నారు..ఇలా కడితే బాగుండదని మా కార్యకర్తలను బెదిరించాడని పేర్కొన్నారు. సోమవారం (సెప్టెంబర్ 25) రాత్రికి రాత్రి భూపాల్‌రెడ్డి అనుచరులు నా ఫ్లెక్సీలను వరుసబెట్టి అన్నింటిని చించివేశారన్నారు. ఈ అరాచకాలన్నింటికీ భూపాల్‌రెడ్డి కారణమన్నారు. ప్రజలలో ఆదరణ పెరుగుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో నాకు, నా కార్యకర్తలకు పోలీసులు కావాలనే ఆటంకాలు కల్పిస్తున్నారన్నారు. కావున నా ఫ్లెక్సీలను చించి వేసిన స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై, వారి అనుచరులపై వారికి సహకరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నాకు, నా కార్యకర్తలకు రక్షణ కల్పించాలని ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.


# మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన విజయవంతం చేయాలి

### నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ, 26సెప్టెంబర్, ప్రభాతవార్త :** ఈ నెల 29న దేవరకొండ నియోజకవర్గంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన విజయవంతం చేయాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టి, ఎస్సీ కమీషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్; జెడ్పీటిసి కేతావత్ బాలు, జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్; పసునూరి యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి రమావత్ దాస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, ముత్యాల సర్వయ్య,రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,ఎంపిపిలు, సర్పంచులు, మాజి ఎంపిపిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# ఇండియన్ ఆర్మీ అగ్నిపథ్ ఎంపిక



**కష్టపడి ఆర్మీలో కొలువు సాధించిన పేద యువకుడు**

**కట్టంగూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం ఇండియన్ ఆర్మీలో పని చేసేందుకు ఇటీవల నిర్వహించిన సెలక్షన్స్‌లో నిరుపేద యువకుడు ఎంపికయ్యాడు. కట్టంగూర్ మండలం బొల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెరిందేవి గూడెం గ్రామానికి చెందిన బొల్లెద్దు గణేష్ ఇటీవల డిగ్రీ పూర్తిచేశాడు. చిన్నప్పటినుంచి పోలీస్ విభాగంలో పనిచేయాలనే పట్టుదలతో భారత ప్రభుత్వం ఇచ్చిన అగ్నివీర్ ఎంపిక నోటిఫికేషన్‌లో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన ఆర్మీ ర్యాలీలో పాల్గొన్నాడు. ఫిజికల్ ఫిట్నెస్ లో అర్హత సాధించిన అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాడు. సోమవారం విడుదలైన ఫలితాలలో జనరల్ డ్యూటీ.జీడి.విభాగంలో అర్హత సాధించగా ఈనెల 28వ తేదీన హైదరాబాద్‌లో రిపోర్టు చేయాల్సి ఉంది. గణేష్ తల్లిదండ్రులు బొల్లెద్దు ఆంధ్రయ్య- మణెమ్మలు కూలి పని చేస్తూ ఇద్దరు కుమారులను,ఇద్దరు కుమార్తెలను పోషిస్తూ జీవనం గడుపుతున్నారు. చిన్న కుమారుడైన గణేష్ ఆర్మీలో ఉద్యోగం సాధించడంతో వారి కుటుంబంలో ఆనందం నెలకొంది. గ్రామంలో ఇండియన్ ఆర్మీలో పనిచేసే అదృష్టం మొట్టమొదటగా గణేష్‌కు లభించడంతో గ్రామస్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. అగ్నివీర్‌లో నాలుగేళ్ల విధులు నిర్వహించిన అనంతరం భారత ప్రభుత్వం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50% మందిని పర్మినెంట్ చేసే అవకాశం ఉంది. గణేష్ 1 నుంచి 10వ తరగతి వరకు బొల్లెపల్లి జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో, ఇంటర్మీడియట్ నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ కళాశాలలో, డిగ్రీ నల్లగొండలోని నలంద కళాశాలలో 2023లో పూర్తి చేశారు.



# నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

**కట్టంగూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని చెర్వుఅన్నారం, గార్లబాయిగూడెం తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరుకానున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన అందించిన వివరాల ప్రకారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం ఉదయం చెర్వుఅన్నారం గ్రామంలో కమ్యూనిటీ హాల్ బిల్డింగు భూమి పూజ చేస్తారని, అనంతరం గార్లబావిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేస్తారన్నారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**29న మండలానికి మంత్రుల రాక!**

మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో రూ.101.62కోట్లతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు ఈనెల 29న రానున్నారు. ఈమేరకు అక్కడ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : బొక్క జైపాల్‌రెడ్డి

*బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కుటుంబానికి అండగా ఉంటానని మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల రెడ్డి అన్నారు. పడమటి సోమారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు మేగోటి రమేష్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రభాకర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అల్వ వీరారెడ్డి, కుంభం సుభాష్‌గౌడ్, మధు, జక్కి నగేష్, గందు అంజయ్య, య ర్రబోతు ఆంజనేయులు, జక్కి నర్సింహా, మీసాల భాస్కర్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించేంత వరకు తమ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ హెచ్చరించారు. అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 16వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి విన్న వించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో షాయదా, ధనలక్ష్మీ, శోభా రాణి, పద్మ, విశాల, లక్ష్మీ, సుజాత, లక్ష్మీ, సునిత, రేణుక, రాధిక, జయమ్మ తదితరులున్నారు.

## దివీస్ ల్యాబోరేటరీస్‌ను సందర్శించిన యుఎస్ఎఫ్‌డిఎ ఉన్నతాధికారులు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలోని దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమను మంగళవారం యుఎస్ ఎఫ్‌డిఎ కమిషనర్ డా॥రాబర్ట్ ఎమ్.కాలిఫ్, ఇండియా కంట్రీ డైరెక్టర్ డా॥సారా మెక్‌ముల్లేన్‌లతో కూడిన ఉన్నతాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమలోని యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్ పరిశ్రమ యొక్క మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, కొత్త టెక్నాలజీల ఏకీకరణ రసాయన శాస్త్రంలో స్థిరమైన పద్దతులు, తయారీ ప్రమాణాలను పెంచడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో దివీస్ ల్యాబ్ సిఇఒ డా॥కిరణ్ ఎస్‌దివి తదితరులున్నారు.

## ఘనంగా చాకలి అయిలమ్మ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చిన్నకొండూరులో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదం రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, చెక్క శ్రీనివాస్, సర్పంచు బక్క స్వప్న శ్రీనాథ్, ఎంపిటిసి వెంకటేశం, మాజీ సర్పంచు యాదగిరి, బుర్గు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, దోర్నాల నరేష్, బండ్ల మధు, శివకృష్ణ, వెంకటేశం తదితరులున్నారు.

## అవయవదానం ద్వారా జీవిత అనంతరం కూడా జీవించగలిగే అవకాశం ఉంది -డాక్టర్ లక్ష్మీప్రసన్న


*అనంతగిరి ప్రభావార్త:*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరంలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న ప్రతి ఒక్కరు అవయవదానం చేయాలని ప్రజలను కోరారు. అనంతరం అవయవాలు దానం చేయడానికి ముందు కొచ్చిన ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ముందుకొచ్చిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ. .అవయవదానం వల్ల కనీసం 8మందికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందని కావున ప్రతి ఒక్కరూ అవయవదానం చేయగడానికి ముందుకు రావాలని కోరారు. అవయవదానం ప్రతిజ్ఞ నమోదు చేసుకోవడానికి ఐదు సులభమైన దశలు ఉన్నాయని ఎన్.ఓ.టి.టి.ఓ వెబ్సైట్ ను సందర్శించి అవయవదానం ప్రతిజ్ఞపై క్లిక్ చేయాలని, అనంతరం ఆధార్‌కార్డు, ఆధారుకార్డుకి లింక్ చేసిన ఫోన్ నెంబర్ తో ధృవీకరించాలని, మన శరీరంలో ఏ భాగం దానం చేయదలచినామో దానిని సెలెక్ట్ చేసుకోవాలని తర్వాత ఆధార్‌కార్డుని ఉపయోగించి కార్డు డౌన్లోడు చేసుకోవాలని, అవయవదానం ప్రతిజ్ఞ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే గ్రామాలలో అవయవదానం చేయాలనుకునేవారు తమ ఆరోగ్య కార్యకర్తల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, రమ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి రెవెన్యూ డివిజన్ లక్ష్యంగా 13వ రోజు నిరాహార దీక్షలు

*నాంపల్లి,26సెప్టెంబర్,(ప్రభాతవార్త:*



పూర్వ తాలుకా కేంద్రమైన నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు,రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష స్థలిలో కొనసాగుతున్న నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 13వ రోజుకు చేరుకుని కొనసాగుతున్నాయి. నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని అన్నారు.స్వార్ధపూరితమైన రాజకీయాలు చేస్తూ ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలపకపోవడం సిగ్గుచేటని వారన్నారు. ఇప్పటికైనా వారు పెదవి విప్పి నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధనకు తమ మద్దతు తెలపాలని, లేదంటే అఖిల పక్షాల ఆధ్వర్యంలో వారి ఇండ్లను ముట్టడిస్తామనివారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరువక్క వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదెపాక వేలాద్రి, జీవన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీశైలం, నరేష్; సురేష్, కోరె యోహాన్, జర్నలిస్ట్ పూదరి పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-కోదాడ పట్టణ సీఐ రాము**

*కోదాడ టౌన్ ప్రభాతవార్త:*

కోదాడ పట్టణంలో నెలకొల్పిన గణేష్ విగ్రహాల మండపాల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని కోదాడ పట్టణ సీఐ రాము తెలిపారు. కోదాడ పట్టణంలో ఈ ఏడాది 118 గణేష్ మండపాలను ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు 20 విగ్రహాలను వివిధ ప్రాంతాలలో మండప నిర్వాహకులు నిమజ్జనం చేశారన్నారు. మరో 90 విగ్రహాలను బుధవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ పేర్కొందన్నారు. నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ డిఎస్పి ఆధ్వర్యంలో పట్టణ సీఐతో పాటు ఐదుగురు ఎస్సైలు, 23మంది కానిస్టేబుళ్ళు, 13 మంది హోంగార్డ్‌లతో పాటు నలుగురు మహిళా పోలీసులను విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఇప్పటికే మున్సిపల్ రెవెన్యూ అధికారులు కోదాడ



పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేసినందున ఆయా శాఖల సూచన మేరకు విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. శోభాయాత్ర సందర్భంగా జరిగే ప్రదర్శనలు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఆయా మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇబ్బందులు కలిగే సంఘటనలు కల్పించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. శోభాయాత్ర సందర్భంగా మహిళలకు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కల్పించకుండా ఆయా మండప నిర్వాహకులు తీసుకోవాలన్నారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం బీబీనగర్‌లో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షులు వెంకటేశం, బింగి శ్రీనివాస్, బాలరాజు, బద్దం నర్సిరెడ్డి, దయాకర్‌రెడ్డి, మహేష్ తదితరు లున్నారు.



## పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లయ్య

*తిప్పర్తి, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త:*



పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెం గ్రామానికి చెందిన వలిశెట్టి మల్లయ్య ఎన్నిక య్యారు. హైద్రా బాద్‌లో జరిగిన ఈ సమావేశంలో పెరక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులుగా వలిశెట్టి మల్లయ్యకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మద లింగయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సహ కరించిన ఉపాధ్యక్షులైన వలిశెట్టి మల్లయ్య, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జిల్లా అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్ జిల్లా నాయకులు నా తోటి కుల బంధువులందరికి కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ వీరనారి ఐలమ్మ పోరాట స్పూర్తి చిరస్మరణీయం: సీతారాం

*మునగాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*

మన నేటి తెలంగాణ ప్రజల తెగవను పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ జీవితం చరిత్రలో చిరస్మరణీయం అని సీపీఐ పార్టీ జిల్లా నాయకులు, తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్ సీతా రాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్తానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ నందు ఐలమ్మ 124వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అలాంటి వీరవనిత ఆశయాన్ని సాధిం చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వారు తెలిపారు. భవిష్యత్తు తెలంగాణ సమాజం ఐలమ్మ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం వినోద్, ఏఐటీయుసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల రాజేష్, డివైఎఫ్ఐ మండల నాయ



కులు దేవరం శ్యామ్, తోకల బద్రి, చింతకాయల ఎల్లయ్య, నెమ్మాది శ్రీకాంత్, రజక సంఘం నాయకులు తంగేళ్ల మంగయ్య, గరిపాకుల సతీష్, ప్రభాకర్, సట్టు గోపి, వీరబాబు, తంగేళ్ల శ్రీను, నాగరాజు,పాల్గొన్నారు.




## రెండవ రోజుకు చేరిన ఆశ వర్కర్ల సమ్మె

*మునగాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*



మంగళవారం మునగాల పీహెచ్సీలో ఆశ వర్కర్ల సమ్మె రెండో రోజుకు చేరింది వారి న్యాయమైన డిమాండ్లు ప్రబుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు. ఫిక్స్‌డ్ వేతనం చేయాలని అర్హత కలిగిన ఆశలందరినీ సెకండ్ ఏఎన్ఎం తీసుకోవాలని పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల పీఆర్సీ ని చెల్లించాలని ఆరోగ్య భద్రత కల్పించాలని ఆశ వర్కర్లు యూనియన్ లీడర్ వాణి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు సోమపంగు జానయ్య, ఆశ వర్కర్లు సైదమ్మ, లక్ష్మి, వనజ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంచారంతో ప్రజల ఇక్కట్లు

*కోదాడ టౌన్ ప్రభాతవార్త:*

కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై గుంపులుగా సంచరిస్తునట్లు పశువులతో ప్రజల ఇక్కట్లు గురవుతున్న అధికారులు పట్టనట్లు వ్యవ హరిస్తున్నారు. కోదాడ పట్టణంలో పదుల సంఖ్యలో గోమాతలు పగలు రాత్రి తేడా లేకుండా ప్రధాన రహదారితో పాటు వివిధ వీధుల్లో సంచరిస్తూ వాహన దారులను పాదచార్లను భయాందోళన గురి చేస్తున్నాయి. వీటి యజమానులు ఎవరో తెలవకపోడంతో ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. గతంలో పట్టణంలో ఇలా స్వేచ్ఛగా సంచరిస్తున్న పశువులను నాటి కమిషనర్ రామానుజన్ రెడ్డి పశువులను తమ సిబ్బందితో దూర ప్రాంతాలకు తరలించి తాత్కాలిక ఉపశమనం కల్పించారు. పట్టణంలోని కొందరు పశువులతో వ్యాపారం చేస్తూ వాటిని యద్ధేచ్ఛగా రహదారులపై వదలడంతో ఆహార అన్వేషంలో భాగంగా వివిధ దుకాణాల ముందు ఉన్న పదార్థాలను తీసుకునే ప్రయత్నంలో ప్రజలను నెట్టి వేయడంతో పాటు నిలిపి ఉన్న వాహానాలను సైతం పడేయడంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదరు పశువుల యజమానులు కోదాడ కేంద్రంలోని నివాసులు అయినప్పటికీ స్థలాభావం వల్ల వాటిని ఇలా



రోడ్లమీద స్వేచ్ఛగా వదిలేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో రాత్రి వేళ సైతం పశువులు రహదారులపై సేద తీరడంతో ద్విచక్ర వాహనదారులు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ సిబ్బంది కానీ పట్టణ ట్రాఫిక్ పోలీసులు కానీ పట్టించుకోవడంతో ప్రజల కష్టాలు కొనసాగుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగజేసుకొని స్వేచ్ఛగా తిరుగుతున్న పశువులను వాటి యజమానులు గుర్తించి వారికి అప్పగించడము లేని పక్షాన సమీపంలోని దేవాలయాల ఆధీనంలోని గోశాలకు తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వీర నారి ఐలమ్మ పోరాట స్పూర్తి చిరస్మరణీయం

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్మరనీయం అని శాసనసభ్యులు బొల్లం మల్ల యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ 124వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజాకారుల పెత్తందారుల బానిసత్వాన్ని వెట్టి చాకిరి నుంచి ప్రజలకు విముక్తి చేయడానికి జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి చాకలి ఐలమ్మ అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర చాకలి ఐలమ్మ తెగువ భవిష్యత్ తరాలకు పదిలంగా ఉండేందుకు పాఠ్యాంశాలలో ఆమె చరిత్రతో పాటు చాకలి ఐలమ్మ విగ్రహాలను రాష్ట్ర



వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సట్టు నాగేశ్వరరావు, తిరుమలగిరి రాధాకృష్ణ, నాయకులు, ఈదుల కృష్ణయ్య, వెంపటి మధు, వీరాభద్రా చారి, కృష్ణయ్య, సంగిశెట్టి గోపాల్, రామ్ రెడ్డి, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ పుట్‌బాల్ పోటీలకు హాలియా విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 26:*



ఈనెల 27వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్‌లో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ పుట్‌బాల్ పోటీలకు హాలియాకు చెందిన చింతలచెరువు తేజు ఎంపికైనట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా పుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబు తెలిపారు. తేజు ప్రస్తుతం చండూరు గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ గురుకుల పుట్‌బాల్ అకాడమీ కోచ్ లింగయ్యనాయక్ అధ్వ ర్యంలో నిరంతరం శిక్షణ పొందుతూ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పోటీలకు ఎంపికైన తేజును అసోసియేషన్ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అధ్యక్షులు బండారు ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య, తల్లి తండ్రులు చింతలచెరువు శ్రీనులలిత, అసోసియేషన్ సభ్యులందరూ ప్రత్యేకంగా అభినందించారు.

## వినాయక చవితి వేడుకల్లో అన్నదానం

*నడిగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన నడిగూడెం, సిరిపురం గ్రామాల్లో వినాయకచవితి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. స్థానికంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించిన అన్నదానంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజ లు చేపట్టారు. అదే విధంగా సిరిపురం గ్రామంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజలు అన్నదానం నిర్వహించారు. సాంస్కబ్రుతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## సహజ పద్దతులలో చీడ,పీడల నివారణ

*నడిగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వరిపైర్లకు పలు రకాల తెగుళ్ల ఆశించి పంట నష్టపరుస్తున్నందున సహజ సిద్ద పద్దతుల్లో చీడపీడలను నివారించవచ్చని వ్యవసాయ సామాజిక కార్యకర్త ఎం.గోపి అన్నారు. కాండం తొలిచే పురుగు వేపగింజల కషాయం పిచికారి చేస్తే సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. ఆకు ముడుత, ఆకుచుట్ట పురుగు నివారణకు వెల్లుల్లి పచ్చిమిర్చి కషాయం పిచికారి చేసి నివారించవచ్చున్నారు. జీవామృతం తయారీపై అవగాహన కల్పించారు. సుడిదోమ, అగ్గి తెగులు, పాముపొడ, పొట్టకుళ్లు తెగుళ్ల నివా రణకు తీసుకోవాల్సిన చర్యలను ఏ మోతాదులో మందులను పిచికారి చేయాలో ఆయన వివరించారు. రసాయనిక మందులు వాడకుండా ప్రకృతి వ్యవ సాయం చేసే విధానాలను సూచించారు. జీవామృతం తయారీలో తీసుకోవాల్సిన పద్దతులను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ తదితర పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు కనుల పండుగగా నిర్వహించారు. దాతలు బోల్లా రామిరెడ్డి, నిర్మలచ కుమారుడు వెంకటరెడ్డి, బొడ్ల నాగేశ్వరరావు, వెంకటలక్ష్మిలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, నెలవారి దాతలు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి మరణం గ్రామానికి లోటు

గరిడేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని గానుగబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మన్నెం కోటిరెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందటం గ్రామానికి తీరని లోటని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కోటిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతు కోటిరెడ్డి కాంగ్రెస్‌పార్టీకి చెందినవారైనప్పటికి రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా గ్రామపెద్దగా అందరికి నచ్చచెప్పి సమస్యను అందరు కలిసి పరిష్కరించుకునేవిధంగా చెప్పేవారని తెలిపారు. అలాంటి మంచి మనిషిని కోల్పోవటం గ్రామా నికి తీరని నష్టమన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, ఎంపిటిసి పాకాల పరమేష్, మాజి ఎంపిటిసి గుర్రం వెంకటరెడ్డి, నీటిసంఘం ఛైర్మన్ కందుల కోటిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు మంగళంపల్లి నాగేంద్రబాబు, కొత్త సీతారాంరెడ్డి, నంద్యాల అంజిరెడ్డి, వంగ సైదులు, చింతలచెరువు పుల్లయ్య, నబిసాహెబ్, కర్నె ప్రతాపరెడ్డి, సైదిరెడ్డి పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి:ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్26,ప్రభాతవార్త:



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాడు మండల కేంద్రం లోని మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో వీరవనిత చాకలి ఐలమ్మ 128వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆమె చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య పాత్ర పోషి ంచారని, భూమికోసం,భుక్తికోసం విశ్ర మించని పోరాటాలు చేసిన వీరవనితగా అభివర్ణించారు,ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్మూరి వల్లపురెడ్డి,ఎంపిడివో మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, మార్కెట్‌కమిటి సభ్యులు యర్ర యాదగిరి, సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్, బీసీసెల్ మండల అధ్యక్షులు బోడ్డుపల్లి మహేందర్, కర్ణయ్య, సీఈఒ వెంకటేశ్వరు ్లరెడ్డి, రవితేజ,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని ఐదవ వార్డులో గ్రామపంచాయతీ నిధులతో చేపడుతున్న అండర్ డ్రైనేజీ పనులకు మంగళవారం సర్పంచు పంది రుద్రమ్మ శ్రీను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని విధుల్లో దశల వారిగా అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డుల నిర్మాణాం చేస్తున్నామన్నారు. గ్రామఅభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగ స్వామ్యులు కావాలని కోరారు. పార్టీలతీతంగా ప్రతి ఒక్కరు గ్రామ అభివృది ్ధకి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎదుళ్ళ ఎల్లయ్య, యేకుల వినోద్, దాసరి లాలయ్య, శవ్వ మదార్, అంజయ్య, దనయ్య, లక్ష్మయ్య, యేసయ్య, శివ పాల్గొన్నారు.



# కెటిఆర్ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం

గరిడేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని గారకుంటతండ గ్రామంలో బాపూజి నగర్ కాలనీలో సోమవారం రాత్రి కెటిఆర్ కమిటి ఆధ్వర్యంలో దాతల సహకారంతో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి, సర్పంచు బాబునాయక్‌తో కలిసి ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గిరిజనతండాల్లో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం, భక్తి భావంతో వినాయకచవితి పండుగను జరుపుకోవడం ఎంతో అభినంద నీయమని ఎస్ఐ వెంకటరెడ్డి అన్నారు. గణపతి ఆశీస్సులు గ్రా మంపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు కాంతారావు, సందీప్‌నాయక్, నాగేశ్వరరావు, వీరేందర్, నాగరాజు, అశోక్, గ్రామ పెద్దలు సైదానాయక్, సాంపునాయక్, సతీష్,బాలాజి, లక్ష్మణ్‌రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

దేవరకొండ,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బిజెపి శ్రేణులు కొనియాడారు. మంగళవారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె పోరాటాలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, కేతావత్ లాలు నాయక్, అంకురి నరసింహ, గుండాల అంజయ్య, బబ్బు సైదులు గౌడ్ ,బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డల మృతి బాధాకరం

...కేతావత్ లాలు నాయక్

దేవరకొండ,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని గిరిజా తండాకు చెందిన నేనావత్ హున్యానాయక్(50), నేనావత్ సంధ్య(20) అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకునే స్తోమత లేక మరణించడం బాధాకరం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,దేవరకొండ నియోజకవర్గ నాయకులు కేతావత్ లాలు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించి ,ఓదార్చారు.సంధ్యకు పెళ్లయి ఆరు నెలలు గడవకముందే అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరంఅన్నారు. సంధ్య కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా నేనావత్ హున్య నాయక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న లాలు నాయక్ మృతుడి నివాసానికి వెళ్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వసతులు లేక గిరిజనుల జీవితాలు అంధకారం లో ఉన్నాయన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, వారికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



అంగన్‌వాడీలు గత 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సర్కార్ దిగివచ్చే వరకు ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిస్తామని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హాలియాలో చాలకి ఐలమ్మ జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి నివాళులర్పించి అమె పోరాట పటమును గుర్తు చేసుకుంటూ అంగన్‌వాడీలు, అయాలు హాలియా ప్రధాన సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 16 రోజుల నుండి చంటి పిల్లలకు, గర్భిణీలకు ఫుడ్ అందక అవస్థలు పడు తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తక్షణమే సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సుగుణమ్మ, యాదమ్మ, శారద, వసుంధర, ఫర్వీన్, శాంతమ్మ, ఎల్లమ్మ, శ్రీదేవి, రజిత, సుధాన, నీలా తదితరులు పాల్గొన్నారు.

## హాలియా ప్రభుత్వ అస్పత్రిలో వసతులు కల్పించని ప్రభుత్వం: కంకణాల నివేదిత

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



హాలియా ప్రభుత్వ అస్పత్రిల్లో బీఅర్ఎస్ ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి అన్నారు. మంగళవారం హాలియా ప్రభుత్వ అస్పత్రిని సంద ర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జానారెడ్డి 2012లో 30 పడకల అస్పత్రికి ఏర్పాటుచేసినప్పటికీ నేటికి డాక్టర్‌ను నియమించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి రాగానే అస్పత్రిలో సరిపడ డాక్టర్లను, సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి కూడా అమలు చేయలేదన్నారు. ప్రజల అరోగ్య పరిస్థితుల విషయంలో కాంగ్రెస్, బీఅర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే 30 పడకల అస్పత్రిని 50 పడకలుగా రిమోడలింగ్ చేసి డాక్టర్లను నియమిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద్యాల ప్రవీణ్‌కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పునీత్‌కుమార్, రాకేష్, రాజేష్, అర్ఎంపీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నిడమనూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ండల కేంద్రంలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, సూ ్కటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లయ్ చేయాలని, ప్రసూతి సెలవులపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి యూనియన్ నాయకులతో చర్చించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

**- 16 రోజులు పూర్తయినా స్పందించకపోవడం సిగ్గుచేటు**

**- మంత్రి సత్యవతి రాధోడ్ శవయాత్ర**



నల్లగొండటౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని తక్షణమే పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప జేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం 16వ రోజు అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో ఐసిడిఎస్ ఆఫీస్ నుండి పెద్ద గడియారం వరకు శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాధోడ్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు, అంగన్‌వాడీ ఉద్యోగ సంఘాల జెఏసి సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు. పోరాడే సంఘాలను చర్చలను పిలవకపోవడం అప్రజాస్వామిక మన్నారు. మళ్లీ పాత పద్ధతిలోనే అంగన్‌వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలను సమస్యలను పరిష్కరించకపోగా మరింత అసంతృప్తిని పెంచుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. పోరాటంలో లేని సంఘాలతో చర్చలు జరిపి ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్‌ను పక్కకు పెట్టి కేవలం చనిపోయిన తర్వాత దహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకు రూ.10 వేలు నిర్ణయించడం సరికాదన్నారు. టీచర్లకు, ఆయాలకు వ్యత్యాసం చూపించడం సరైందికాదన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని, లేనట్లయితే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, జిల్లా కమిటి సభ్యులు అద్దంకి నరసింహా, సలివోజు సైదాచారి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, ప్రమీల, పాతూరి లక్ష్మి, రేణుక, కళ్యాణి, రత్నమాల, యాదమ్మ, సరిత, విజయ, జ్యోతి, రూప, సముద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తొలి భూ పోరాటానికి నాంది పలికన ధైర్య శాలి చాకలి ఐలమ్మ





**ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

తెలంగాణ తొలి భూ పోరాటానికి సామాజిక నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లాకలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మున్సిపల్ చైర్మన్ ఎం.మందడి సైదిరెడ్డి,బిసిసంఘాల నాయకులు మంగళవారం నల్లగొండ పట్టణ సాగర్ రోడ్డులో గల ఆమె విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం, దోపిడి, పీడన నుంచి విముక్తి జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దోభి ఘాట్ నిర్మాణం చేసుకొని ప్రారంభించి వాడుకుంటున్నామన్నారు. రెండవ దోబి ఘాట్ రెండ్లు కోట్ల రూపాయలతో మోడ్రాన్ దోభి ఘాట్ మంజూరై భూ సర్వే దశలో ఉన్నది. దీనికి కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ ఒక మహిళగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలుగా ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. ఆమె పోరాటస్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలు, సమస్యలపై మహిళలు పోరాటం చేయాలన్నారు. ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరుసత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ తల్లిగా గుర్తించి ప్రతి సంవత్సరం జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడంతో పాటు ఆమె పేరుతో నల్లగొండ, వరంగల్, హైద్రాబాద్, పాలకుర్తి తదితర ప్రాంతాల్లో ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ పంకజ్‌యాదవ్, రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, బిసి అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ, చెన్నయ్య, చిక్కుళ్ళరాములు, అంజయ్య, వెంకన్న, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు వివిధ కుల సంఘాల బిసి సంఘాల ఉద్యగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపిపి

గుర్రంపోడ్, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎంపిడివో కార్యాలయం ఆవరణలో ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం, తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ చొరవతో ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తూ సబ్బండ వర్గాల త్యాగాలను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్, జిల్లా సీనియర్ నాయకులు పోలేని ముత్యాలు, రాష్ట్ర నాయకులు దైద శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, సర్పంచులు వడిత్య నాగరాజు నాయక్, కంచర్ల జగదీశ్వర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, అయితగోని కృష్ణ గౌడ్, కామల్ల రాములు, మండల రైతు సంఘం అధ్యక్షులు తెలుకుంట్ల కురుమరెడ్డి, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు ఏలుకొండ నగేష్, టివైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్, యువజన ప్రధాన కార్యదర్శి యాదయ్య,పూల సహదేవ్, వాకిటి చక్రవర్తి, తరి రమేష్, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# కెసిఆర్ హయాంలో గిరిజన తండాలకు మహర్ధశ: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



ముఖ్య మంత్రి కెసిఆర్ హయాంలో గిరిజన తండాల రోడ్లకు మహర్ధశ రావడం జరిగిందని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం బోటిమీది తండా వద్ద 1.40 కోట్లతో చేపడుతన్న బిటి రోడ్డుపనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి బిటి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు.త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసిసెల్ అధ్యక్షుడు అండేకార్ అశోక్, దండేటికార్ ప్రసాద్, సుమన్‌నాయక్, బాదేపల్లి నిరంజన్, బిచ్చునాయక్, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**...మంచికంటి ధనుంజయ**

చింతపల్లి,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



ఈ నెల 29న శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కొంగరకొలాన్ పిఎస్ఆర్ కన్వెన్స్ షన్ హాల్ నిర్వహించనున్న సామూహిక మహాకాలసర్పపూజా మహోత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రికను మంగళవారం చింతపల్లి శ్రీసాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ అందుకున్నారు. సర్వశాంతికోసం మెల్లురి నవీన్ శర్మ సమక్షంలో జరుగుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో రాహుకేతు కుజ దోష నివారణకు 516 జంటలు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. విచ్చేసినవారికి భోజనాలు,ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఆరెకంటి చంద్రయ్య మృతి బాధాకరం

చింతపల్లి,26సెప్టెంబర్,ప్రభాతవార్త:

ఆరెకంటి చంద్రయ్య మృతి బాధాకరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి చంద్రయ్య ఇటీవల మరణించడంతో చంద్రయ్య చిత్రపటానికి ఆయన పూలమాలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానరుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గొడుగు శ్రీనివాస్ యాదవ్,కుక్కుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, యాచారం గణేష్, ఏర్పుల రాజు, నిమ్మ శివ, నాగిళ్ల శివ, పృధ్వి,తదితరులు ఉన్నారు.

## స్టాండ్ మగ్గాల కోసం దరఖాస్తు చేసుకోండి

*చిట్యాల, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులు స్టాండ్ మగ్గం కోసం దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల చేనేత సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం పర్సన్ ఇంచార్జి పెద్ది నరేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని పెన్షనర్ భవనంలో మంగళవారం జరిగిన సంఘం మహాసభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మగ్గాల మీద ఆధారపడి జియో ట్యాగ్ గుర్తింపు పొందిన వారందరూ అర్హులైనని, ఈనెల చివరి వరకు నల్లగొండ ఏడి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘంసభ్యులు మిర్యాల శ్రీను, గంజి తులసీదాస్, సంగిశెట్టి మనోహర్, చేపూరి శ్రీనివాస్, మేనేజర్ కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల అప్పులను రద్దు చేయాలి

*చిట్యాల, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



పొదుపు సంఘాల అప్పులను రద్దు చేయాలని లేదంటే ప్రతిసంఘానికి రూ. 20లక్షలు చెల్లించాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు.గత 20 సంవత్సరాలుగా పొదుపు సంఘాలు క్రమశిక్షణగా బ్యాంకులకు అప్పులు తీసుకొని తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు. వారి వద్ద నుండి సేకరించిన డిపాజిట్లను నేటి కూడా చెల్లించలేదని పావలావడ్డీకే అప్పులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చేశారని విమర్శించారు. ఎంపిడిఓ లాజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో చిట్టిమల్ల శ్రవణ్‌కుమార్,ఉయ్యాల లింగస్వామి, గౌడ్, రోయ్య అంజయ్య, యనమల ప్రదీప్‌రెడ్డి, దొడ్డి యాదయ్య, రెడ్డపాక లక్ష్మి పవిత్ర, సునత సంజీవ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

*చిట్యాల, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



పట్టణంలోని గ్రీన్ గ్రో స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. మండల స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి వివిధ విభాగాలలో పాఠశాల విద్యార్థులు 8 మంది జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల బాధ్యతలు తెలిపారు. ఈనెల 29పైన జరిగే జిల్లా స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, బండ వీణ, అనిల్‌కుమార్, పోల గోవర్ధన్, గంగాపురం రాము అన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*కేతేపల్లి, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలిదశ సాయుధ పోరాట ఉద్యమ నాయకు రాలు చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత,జిల్లా నాయకులు తాడోజు నర్సింహచారి, రావకొండ శ్రీను,మండల ప్రధాన కార్యదర్శులు బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, గోపనబోయిన కృష్ణ, కోశాధికారి ఐతగోని చంద్రశేఖర్, యువమోర్చా అధ్యక్షులు జటంగి సైదులు, మహిళా మోర్చా అధ్యక్షులు సమ్మెట విజయలక్ష్మి, నకిరేకల్ ఎస్సీమోర్చా నకిరేకల్ పట్టణ అధ్యక్షులు చిన్నెని జాని బూతు అధ్యక్షులు మంటపల్లిమల్లేషన,మల్లెబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల రైతురుణమాఫీ నత్తనడక నడుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

*కేతేపల్లి, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



లక్ష రూపాయల రైతురుణమాఫీ నత్తనడక నడుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు వాళ్ళురోజుకు 30 మంది రైతులకు రుణమాఫీ చేస్తున్నాము అని వెల్లడిస్తున్నారు. ఈవిధంగా రోజుకు 30 మంది రైతులు అయితే ఎన్ని రోజులకు రుణమాఫీ అయితది దీనిపై ప్రభుత్వం వెంటనే బ్యాంకర్లపై చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు రైతులకు రుణాలు ఉంటే వారికి ఇప్పటి వరకు ఒక్కరికి కూడా రుణమాఫీ కాలేదు. రైతులు తమ పనులను వదిలేసి బ్యాంకర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులకు లక్ష రుణమాఫీ వెంటనే వర్తింపజేయాలన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి

*నకిరేకల్, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



తెలంగాణ తెగువను ప్రపంచానికిచాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి నేటి సమాజం తనపోరాటం ప్రతి ఒక్కరుస్ఫూర్తిగా తీసుకొని ఐలమ్మ ఆశయ సాధనలో కృషి చేయాలని తెలియజేశారు.





## నాగార్జునసాగర్‌లో పిచ్చి కుక్కల స్వైర విహారం

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు

*నాగార్జునసాగర్,సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



నాగార్జునసాగర్‌లో పిచ్చికుక్కలు గత కొన్ని రోజులుగా స్వైర విహారం చేస్తు న్నాయి. స్థానిక మున్సిపల్ అధికారులను పలుమార్లు విన్న వించిన పట్టించుకున్న దాఖాలాలు లేవు. మున్సిపాలిటీ ఉన్న ప్రయోజనం శూన్యం హిల్ కాలనీలో చిన్నారులు పున్నా రోహిత్, సిరికొండ జయసింహ స్కూల్ అయిపోయిన తర్వాత సాయంత్రం ఇంటి ముందు ఆడుకునే సమయంలో సోమయ్య, ఇంటి ముందున్న కుక్కలు గాయపరిచినవి. సోమవారం ఒక్కరోజే పిచ్చికుక్కలు నలుగురిని గాయపరిచాయని బాధితులు తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ అయిన తర్వాత కుక్కల నిర్మూలన తగ్గి వీధికుక్కలు పిచ్చికుక్కలు పెరిగి స్కూల్, మార్కెట్ వెంబడి వీధుల వెంబడి విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా సంచరిస్తూ వచ్చి పోయే పాదాచారుల మీదికి, ద్విచక్ర వాహనదారుల మీద వెంబడిస్తూ పలువురిని గాయాలు పాలుచేస్తున్నాయని వాటిని నిరోధించడానికి మున్సిపాలిటీ అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకొని వెళ్ళినప్పటికి ఏవిధమైన శాఖపరమైన చర్యలు చేపట్టలేదని పలువురు కాలనీ ప్రజలు ఆరోపించారు. చిన్నపిల్లల ప్రాణాలు పోతున్న అధికారులలో చలనం లేదు పిల్లల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు మేల్కొని వీధికుక్కలను, రెబిస్ సోకిన గజ్జి కుక్కలను నిర్మూలనచేసి కాలనీ ప్రజలను కుక్కల కాట్లనుండి రక్షించాలని స్థానిక సాగర్‌వాసులు సాగర్ సామాజిక కార్యకర్త చరక యాదగిరి అధికారులను కోరుతున్నారు

## రామాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త):*



మండలంలోని పాల్వాయి గ్రామపంచాయతీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ పురోహితులు నిమ్మగడ్డ సత్య నారాయణశర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం ముగిసిన వెంటనే లడ్డు వేలంపాట జరిపారు. ఈలడ్డు వేలం పాట గిరివెంకటేష్ గౌడ్ తండ్రి యాదయ్య రూ. 22,116లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ గిరిరమేష్‌గౌడ్, వార్డు మెంబర్లు మరియు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు భైరెడ్డి సత్యనారాయణ, మాచిన కొండల్‌రెడ్డి, మాజీసర్పంచ్లు రంగరాజు, వెంకటేశ్వర్లు, వెంకటాపురం అచ్చాలు, గిరి, మల్లిఖార్జున గౌడ్, బొడ్డుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులకు బయోమెట్రిక్ ద్వారా ఆధార్ అనుసంధానం చేయాలి

### ... తహసీల్దార్

*నాంపల్లి,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

మండలంలోని అన్ని రేషన్ షాపుల నిర్వాహకులు రేషన్ కార్డులకు బయోమెట్రిక్ ద్వారా ఆధార్ అనుసంధానం చేయాలని నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రేషన్ దుకాణాల డీలర్లతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రేషన్ డీలర్లు రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు అదేవిదంగా వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో రేషన్ కార్డుకు బయోమెట్రిక్ ద్వారా అనుసంధానం చేయాలని , ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.ఇందుకు ఎలాంటి చివరి తేదీలు లేవని, నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్‌తో పాటు సివిల్ సప్లై ఆర్ఐ హమీద్, మండల ఆర్ఐ దయాకర్‌రెడ్డి,మండల పరిధిలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 127వ జయంతి వేడుకలు

*పెద్దవూర, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):*

పెద్దవూర మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల యూత్ అధ్యక్షులు పూరె శేఖర్, నారాయణదాసు, బొడ్డు వెంకన్న, పూరె సైదులు, పూరె శంకర్, బొడ్డు రఘు, పూరె సైదయ్య, పూరె మురళి, పూరె అంజి, పూరె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరి రోడ్డు బాగుచేయండి

**- అబ్బిరెడ్డిగూడెం గ్రామస్తుల ఆవేదన**

**- తహసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తుల ధర్నా**

**గరిడేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** గరిడేపల్లి నుంచి అబ్బిరెడ్డిగూడెం వెళ్లే రహదారిని వెంటనే బాగుచేయాలని అబ్బిరెడ్డిగూడెం గ్రామస్తులు మంగళవారం తహసిల్ధార్ కార్యాలయంలో ధర్నా నిర్వహిం చారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో గరిడేపల్లి నుంచి అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి రోడ్డు వేశారని అప్పటి నుంచి ఇప్పటివరకు ఈరోడ్డును పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం నిర్మించడంతో ప్రస్తుతం రోడ్డు అంతా గుంతలమయంగా తయారైందన్నారు. ఈరోడ్డు మరమ్మత్తులకోసం అనేకసార్లు అధికారులకు విన్నపాలు చేసినప్పటికి పట్టించుకోలేదన్నారు. ఈరోడ్డు విషయంలో జిల్లా మంత్రికి, కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందచేసినట్లు తెలిపారు. వినతిపత్రాలు ఇచ్చి రెండు సంవ త్సరాలు దాటినపపటికి ఇంతవరకు అతిలేదుగతిలేదన్నారు. దీంతోపాటు గ్రామశివారులో ఉన్ న చేపల చెరువుకు ఫీడర్ చానల్ ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి వచ్చి పరిస్థితి చూడాలని అనేక సమస్యలతో గ్రామస్తులు సతమతమవుతున్నారని తెలిపారు. గ్రామంలోని ఒక వీధిలో 11కెవి లైన్ తొలగించాలని ఎన్నోసార్లు విన్నపాలు చేసుకున్నప్పటికి పలితం లేదన్నారు.




తహసిల్ధార కవితారెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న గ్రామస్తులు

అనేక సమస్యలపై ఎన్నోసార్లు వినతిపత్రాలను అందచేశామని అయినా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలయినా ఇంతవరకు గ్రామంలోని సమస్యలను పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. వచ్చే ఎన్నికల సమయంలోపైనా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం మండల తహసిల్ధార్ కవితారెడ్డికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బస్వారెడ్డి, సత్యనారాయణ, షేక్ దస్తగిరి, రేవూరి అంజయ్య,మల్లం రమేష్, సల్ల శంభయ్య, హుస్సేన్, సైదమ్మ, అరవిందు, మల్లారెడ్డి, తిరపయ్య, సందీప్, ఠాగూర్, వెంకటాచారి, గోపయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన : డీసీపీ రాజేష్‌చంద్ర



**వలిగొండ, ప్రభాతవార్త :** గణేష్ మండపాలను యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర మంగళవారం సందర్శించారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూలజు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఆయనను ఘరంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ .. భక్తి శ్రద్ధలతో 9 రోజులు పూజలు చేసి గణేష్ కృపకు పాత్రులయ్యారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చిన్నపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన యంత్రంలో డీజేలకు బదులు చిన్ని చిన్న బాక్కులు పెట్టుకుని భక్తి పారవశ్యంతో నిమజ్జన శోభ యాత్ర నిర్వహించాలని మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొల్పిన నిర్వాహకులకు సూచించారు. పోలీసు శాఖ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రవికుమార్, రామన్నపేట సీఐ మోతీరాం, స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్, యూత్ సభ్యులు బత్తిని, సైదులుగౌడ్, ఎస్.ఎస్.గౌడ్, మైసొళ్ల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో పెండింగ్ పనులు లేకుండా చూడాలి : అదనపు కలెక్టర్ వీరారెడ్డి





**భువనగిరి, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలలో పెండింగ్ పనులు లేకుండా చూడాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళశారం ఆయన తన ఛాంబర్‌లో జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశమై గ్రామాలలో నడుస్తున్న పనులను సమీక్షిస్తూ గ్రామపంచాయతీల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈ నెలాఖరు వరకు టాక్స్ వసూళ్ళు పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, లాగే గ్రామపంచాయతీల విద్యుత్, తదితర బిల్లులు చెల్లించాలని, గ్రామపంచాయతీలలోని ట్రాక్టర్‌ల నెలవారి వాయిదాల చెల్లింపులు చేయాలని తెలిపారు. కంపోస్ట్ షెడ్స్ ద్వారా ఎరువుల తయారీ, తద్వారా ఆదాయం పెరగాలని, ట్యాంకర్ల ద్వారా హారితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలకు నీటి సౌకర్యం కల్పించి ఇజీఎస్ నిధుల ద్వారా చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సునంద, డివిజనల్ పంచాయతీ అధికారులు సాధన, యాదగిరి, అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



సభ స్థల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**తుంగతుర్తి 26 ప్రభాతవార్త :** ఈ నెల 29న మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపనతో పాటు మండలంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన పనుల కోసం స్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో 4 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన పనులు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రామాలయం ముందు తుంగతుర్తి ఆశీర్వాద సభ ఏర్పాట్లను సైతం పరిశీలించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు.

# ముగ్గురిపై ఫోక్సో కేసు నమోదు

### ప్రేమ పేరుతో.. మైనర్ బాలికను వంచించిన యువకుడు..



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిఐ సత్యనారాయణ

**మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** ప్రేమ, పెళ్లి పేరుతో మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి శారీరక వాంచ తీర్చుకొని, కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించిన యువకుడిపై అతనికి సహకరించిన స్నేహితులపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లికి చెందిన చరణ్‌దీప్ అనే యువకుడు ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడని తెలిపారు. ఈనెల 22న ఇంటి నుండి పాఠశాలకు బయలుదేరిన బాలికలకు నిందితుడు చరణ్‌దీప్ మాయ మాటలు చెప్పి ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని అడవిదేవులపల్లి మండలం కృష్ణానది ఒడ్డున్న సత్రశాల గుడి వద్దకు తీసుకెళ్లి తన సోదరుడు చరణ్‌తేజ, మిత్రులు అంజి, మహేష్‌ల సహకారంతో పెళ్లి చేసుకొని మిర్యాలగూడకు తీసుకొచ్చి శారీరక వాంచతీర్చుకున్నాడని తెలిపారు. అపై హైద్రాబాద్ తీసుక వెళ్తుంగా భయపడిన బాలిక తాను ఇంటికి వెళ్తానంటూ చెప్పడంతో హయత్‌నగర్ వద్ద వదిలేసి వెళ్లాడని పేర్కొన్నారు. బాలిక ఇచ్చిన సమాచారంతో అమ్మాయిని తీసుకవచ్చినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితులను మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం వద్ద సిఐ సత్యనారాయణ, ఎస్ఐ నర్సింహులు సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకున్నట్లు రిమాండ్ చేసినట్లు తెలిపారు. అనంతరం సిఐ ముత్తినేని సత్యనారాయణ మాట్లాడుతూ సోషల్‌మీడియా పట్ల బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా పిల్లలపై ఉండాలని కోరారు. ఎవరైనా మైనర్ల పట్ల ప్రేమ పెళ్లి అంటూ వేదింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రేషన్‌డీలర్లతో తహశీల్దార్ సమీక్ష

**డిండి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



డిండి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అధ్యక్షతన మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ ప్రతి యొక్క రేషన్ డీలర్ తమ పరిధిలోని రేషన్‌కార్డు హోల్డర్స్‌కు సంబంధించి ఈ- కెవైసి పూర్తి చేయాలని సూచించారు. ప్రతి యొక్క రేషన్ లబ్దిదారులు స్వచ్ఛందంగా ఈ కెవైసి చేయించుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈసమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్,సీనియర్ అసిస్టెంట్ షేక్ ముస్తఫా, గిర్దావర్లు గోపరాజు, శ్యామ్‌నాయక్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలకు కౌంటర్‌గా రైతులకు ఫించన్ ..! కేసిఆర్ యోచన

**- అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రం**

**- రైతు ఫించన్‌తో మరింత దగ్గర కావాలని వ్యూహం**



భువనగిరి, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి పకడ్బందీ వ్యూహంతో పావులు కదుపుతూ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి గ్రాఫ్ పెంచుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీని ఢీ అంటే ఢీ కొట్టడానికి అన్ని రకాలుగా సిద్ధమైంది. 70 సీట్లు సాధించి అధికారంలోకి వస్తామని ఢంకా బజాయించి చెప్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్ ఒకింత ఒత్తిడికి గురవుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సోనియా గాంధీ హైద్రాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ఆరు గ్యారెంటీ పథకాలను స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో ప్రజలు నమ్ముతూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని 50 శాతం విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పథకాల ప్రకటన అనంతరం గుబులు పుట్టిన కేసిఆర్ వాటికి ధీటుగా పథకాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే కాంగ్రెస్ పథకాలను తలదన్ని అద్భుతమైన పథకాలకు కేసిఆర్ శ్రీకారం చుడుతున్నారని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఆ పథకమే రైతులకు ఆసరా పథకం మాదిరిగా నెల నెల పెన్షన్ ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి కేసిఆర్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ పథకాన్ని ప్రవేశపెట్టి కాంగ్రెస్ ఆరు పథకాలపై బ్రహ్మాస్త్రంగా ప్రయోగించి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కేసిఆర్ ఎత్తుగడ వేస్తున్నారని పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. ఇప్పటికే రైతు బంధు పథకాన్ని అమలు చేస్తూ 70 శాతం రైతులు మద్దతును కూడగట్టుకుని కేసిఆర్ ధీమాతో ఉన్నారు. రైతు పెన్షన్ పథఖాన్ని అమలు చేస్తే ఇక తనకు తిరుగు లేదని అధికార పార్టీ భావిస్తోంది.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని : కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి





భువనగిరి, ప్రభాతవార్త : వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని, వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణ, బీసీ సంఘాల ప్రతినిధులు జూకంటి ప్రవీన్‌కుమార్, కొడాలి వెంకటేష్, రత్నపురం పద్మ, సురేష్, అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

**నిఘా నీడలో శోభయాత్ర నిరంతర పర్యవేక్షణ**

**600 మంది సిబ్బందితో శోభయాత్రకు పటిష్ట బందోబస్తు**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత**

**నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ళ ఏర్పాట్లు**

**జిల్లా ఎస్‌పి కె.అపూర్వరావు రావు**



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: జిల్లాలో నేడు నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేదుకు రెవిన్యూ, మున్సిపల్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, విద్యుత్, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో నిమజ్జనం ఎలాంటి సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్నిఏర్పాటు చర్యలు తీసుకుందని జిల్లాఎస్పి తెలిపారు.జిల్లాలోని అన్నిప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ సిసిటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సిసి కెమెరాల ఏర్పాటుచేసి జిల్లా పోలీస్ కార్యాలయానికి అనుసంధానంచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, వాడపల్లి తదితర ప్రాంతాలలో (14వమైలురాయి.మినహా)నిమజ్జనానికి 14అడుగులకు పైబడిన విగ్రహాలను ఏర్పాటుచేశారు. జిల్లా కేంద్రంలోని 12 అడుగులకు పైబడిన విగ్రహాలను చర్లపల్లి భీమసముద్రంలో ,మిగితా విగ్రహాలను వల్లభరావు చెర్వులో నిమజ్జనంచేయనున్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెట్టామని తెలిపారు. సిసిటివి కెమెరాల పర్యవేక్షణలో శోభయాత్ర జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్లగొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధానపట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రకు 24/7 జిల్లా పోలీస్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 3979 సిసి కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్‌లకు అనుసంధానం చేశామని అన్నారు.

**శోభయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి**

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్లగొండ పట్టణంలోని భీమసముద్రం, వల్లభరావు చెర్వు, మిర్యాలగూడ, వాడపల్లి, నాగార్జునసాగర్, అడవిదేవులపల్లి, దేవరకొండ, కొండబిమనపల్లి, పెద్దమునిగల్, డిండివద్ద పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఫ్లడ్‌లైట్‌లు, పోలీస్ పికెట్లుఏర్పాటు చేశామని నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉన్నారు. నిమజ్జన భద్రత కోసం 600మంది సిబ్బంది గణేష్ నిమజ్జన శోభయాత్ర సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ భారీ భద్రతను ఏర్పాటు చేసింది.జిల్లాలో ఒక ఎస్పి, ఒక ఏఎస్పి, ఐదుగురు డిఎస్పిలు, 16మంది సిఐలు, 50 మంది ఎస్సైలు, 534మందికిపైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. వీరికి మద్దతుగా ప్రతి సబ్ డివిజన్ నుంచి 50మంది చొప్పున మూడు డివిజన్లనుంచి 170 మంది పోలీసు వాలంటీర్లు కూడా ఈ గణేష్ శోభయాత్ర సభలో పాల్గొన్నారు.

**శోభయాత్రలో పాల్గొనే భక్తులు పాటించవలసిన నిబంధనలు**

1.శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి. కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి

2. గణపతి విగ్రహాల్నితీసుకొని వెళ్ళేవాహనాలను చెకప్ చేయించుకోవాలి

3. మద్యం తాగి వాహనాలను నడుపరాదు.మద్యంత్రాగి వాహనాలు నడిపే వారిపై అల్కామీటర్ పరీక్షలు జరుపబడును.

4. డిజెలకు ఎట్టి పరిస్థిలో అనుమతిలేదు.

5. టపాకాయలు కాల్చరాదు.

6. మహిళలు, విలువైన వస్తువులు, ధరించకుండా ఉంటే మేలు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలుపడం జరిగింది. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వలిగొండ విద్యార్థుల ప్రభంజనం

**67వ పాఠశాల క్రీడలు అండర్**

**-14 బాలికల విభాగంలో విజయకేతనం**



వలిగొండ, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 67వ పాఠశాలల క్రీడలు అండర్ -14 బాలికల కబడ్డీ విభాగంలో వలిగొండ జట్టు మొదటి రౌండ్‌లో మోత్కూరు జట్టుపై, రెండవ రౌండ్‌లో యాదగిరిగుట్టపై, మూడవ రౌండ్‌లో నారాయణపూర్ జట్టుపై విజయం సాధించారు. ఫైనల్‌లో మోటకొండూర్ జట్టుపై పోరాడి ద్వితీయ స్థానం సాధించారు. విజయం సాధించిన క్రీడాకారులను మంగళవారం ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, గ్రామసర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, స్థానిక ఎస్వీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, జడ్పీహెచ్ఎస్ టేకులసోమారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయ బృందం, వలిగొండ వ్యాయామ ఉపాధ్యాయులు గంజి చండీదాస్, స్వామిరాజ్, మల్లేశం, సత్యవతి, మమత, ఐలయ్య, క్రీడాకారులను అభినందించారు.

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

**-ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**



మునుగోడు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమె మ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనుచరులు మండలకేంద్రానికి చెందిన ఉప సర ్పంచ్ పందుల పవిత్ర శ్రీను, వార్డు సభ్యులు ఈదా రాములు, మండల నాయకులు దుబ్బ రాజశేఖర్, పోలె రాజు, పందుల సైదులు, కురుమర్తి దిలీప్‌లతో పాటు 50 మంది బిఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు బండ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కండువా కప్పుకున్న వారిలో పందుల మల్లేష్, తొలకుప్పల వెంకులు, ఏర్పుల రేణుక, పాలకూరి ప్రమీల, ఏర్పుల గిరి, కురుమర్తి దిలీప్, పోలె సాయి, పోలె బన్నీ ఉన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పగిళ్ల సతీష్, ఈద శరత్‌బాబు, రావిరాల కుమారస్వామి, పందుల నరసింహా, పందుల పాపయ్య, పెరుమళ్ల ప్రణయ్ తదితరులున్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

## అక్టోబర్ మొదటి వారంలో 70-80 స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 నుండి 100 స్థానాలు గెలుచుకొని రాష్ట్రంలో అధికారాన్ని చేపడుతుందన్నారు. పార్టీ అధిష్టానం అక్టోబర్ మొదటి వారంలో 70,80 స్థానాలలోన అభ్యర్థులను ప్రకటిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిపిన సర్వే రిపోర్టులు, అభ్యర్థుల బలాబలాలు పరిగణంలోకి తీసుకొని అభ్యర్థులను అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. తక్కుగూడలో నిర్వహించిన విజయభేరిసభలో సోనియాగాంధీ ప్రకటించిన అరు గ్యారెంటి పథకాలలో రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. దానికి నిదర్శంగానే టిఆర్ఎస్ పార్టీలో




టిక్కెట్లు వచ్చిన వాళ్ల కూడా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పొదిల వెంకన్నయాదవ్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ ఎంఎ సలీం, తలకొప్పుల సైదులుమాదిగ, వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎంఎ అరీఫ్, హరిప్రసాద్‌నాయక్, మెరుగు శ్రీనివాస్, హన్మంతునాయక్, మెడ సురేందర్‌రెడ్డి, బసవయ్యగౌడ్, కందుల నర్సింహ్మారెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో, మహా అన్నదాన కార్యక్రమంలో రఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద బిఎల్అర్ సతీమణి ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

పట్టణంలోని రెడ్డికాలనీలో పలు వినాయక మండపాల వద్ద మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సతీమణి మాధవి, తనయుడు ఈశ్వర్ గణేష్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ బాగుండాలి, అందులోమనం ఉండాలి అనే నినాదంతో మనం ముందుకు వెళ్లాలని వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడంతో యువత పెడదారి పట్టకుండా అధ్యాత్మికతను వారిలో పెంపొందించుకుంటూ మానవ సేవే పరమావదిగా భావిస్తూ ధర్మాన్ని రక్షిస్తూ ఉండే అవకాశాలు మెరుగ్గు ఉన్నాయన్నారు. వినాయక మండపాలకమిటి నిర్వాహకులు పలు జాగ్రత్తలతో గణేష్ నిమజ్జన శోభయాత్రలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిశోర్‌రెడ్డి, నవయుగ యూత్ కమిటి అద్యక్షుడు రఘు, మట్టపల్లి శ్రీలేఖ, అంజలి, అమృత కల్పన, చిరుమామిళ్ల శ్రీనివాస్, దేవిరెడ్డి




ప్రవీణ్‌రెడ్డి, భాను, ముల్లంగి లక్ష్మి, సుభాషిని, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: మిర్యాలగూడ పట్టణంలోని అలివేలుమంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గత తొమ్మిది రోజులుగా గణేష్ నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న లడ్డూను వేలం పాటలో మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి దంపతులు సొంతం చేసుకున్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని హనుమాన్‌పేట చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిధులుగా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు నల్లగంతుల నాగభూషణం, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కాశి, పట్టణ రజక సంఘం నాయకులు, కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయవంతిని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాఉ. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణార్‌రావు,



రైతుబంధుసమితి మండల అధ్యక్షులు ఏడుకొండులు, ఎపిఓ కళావతి, టిఎలు రాజేశ్వరి, రేణుక, పురుషోత్తంతో పాటు మిట్లపల్లి కిరణ్, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, టైఫిస్ట్ ఫేరోజ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలో ఐలమ్మ విగ్రహానికి మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నర్సింహులు, శ్రీనునాయక్,రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా నిరసన తెలిపిన ఆశా కార్యకర్తలు

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకోగా బతుకమ్మ ఆటాడి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అద్యక్షురాలు నగరకంటి కవిత మండల



అద్యక్షురాలు గోవర్ధనమ్మ మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు పిక్స్డ్ వేతనం అందించాలని ఐదు లక్షల ఎక్స్గ్రేషియాతోపాటు ఉచిత ఆరోగ్య బీమా అందించాలని ఆరులేని వారికి ఏఎన్ఎంలు జీఎన్ఎంలుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు లీలావతి, రాణి, ఇందిరా, శారద, సబిత, సైదమ్మ, వెంకటరమణ, కవిత, కమలమ్మ, భద్రమ్మ, రమాదేవి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదు

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*

అన్నదానం మించిన దానం మరొకటి లేదని పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు. మంగళ వారం మండల కేం ద్రం లోని నా యినీ బ్రహ్మన సంఘం బజార్‌ని గణేష్ విగ్ర హం వద్ద ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ భక్తి బా వాన్ని కలిగి ఉండాలన్నారు. మండల నాయినీ బ్రహ్మన సంఘం అద్యక్షురాలు సన్నాయిల సైదులు, నాయకులు పేరాల వెంకటేష్, సన్నాయిల పుల్లయ్య, కొలిపాక వెంకన్న, సెనగాని రాంబాబు, ఒగ్గు రవి, కోటేశ్వరరావు, లింగయ్య, పురుషోత్తం, శేఖర్, సైదులు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.




# పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



ప్రత్యేక జిల్లా సాధన కోసం బుధవారం నిర్వహిస్తున్న మిర్యాలగూడ బంద్‌ను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లా సాధనే లక్ష్యంగా నిర్వహించ తలపెట్టిన బంద్‌కు వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాలు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, నాయకులు అమృతం సత్యం, ఉబ్బపల్లి మధు, ఖాదర్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మెళనం జయప్రదం చేయండి

*ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సెప్టెంబర్ 4న సూర్యాపేటలో జరగబోయే గౌడ ఆత్మీయ సమ్మెళన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అద్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అనంతరం జెడ్‌పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ తల్లి వీరభద్రమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

*తుంగతుర్తి 26 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వాములపై, రజాకార్లపై ఉక్కు పిడికిలి బిగించిన తెలంగాణ వీర వనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతిలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్లు నాగమల్లు, శ్యాంసుందర్, వంశీ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, భిక్షం, వెంకన్న, శ్రీనివాస్, సూరయ్య, ప్రసన్న, వెంకన్న, రవికుమార్, పరమేష్ పాల్గొన్నారు.

# ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే తన వైఖరిని స్పష్టం చేయాలి

**ఆలేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పడుతుందని గతంలో ప్రెస్ మీట్ సాక్షిగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే, కానీ నేటికి కార్యరూపం దాల్చలేదు ఇప్పటికైనా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే తన వైఖరిని స్పష్టం చేయాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట సాదన కమిటీ ప్రశ్నించారు. మంగళవారం ఆలేరు రైల్వే గేటు వద్ద ఆ కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక దర్నాకు శ్రీకారం చేపట్టారు. ఇట్టి దీక్షకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ హాజరై మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల స్తానిక ఎమ్మెల్యేకు ప్రకటించే విషయంలో తనకు ఇష్టం ఉన్నదా లేదా అని స్పష్టం చేయాలని కోరారు. ఆలేరు సివిల్ కోర్టుకు రెండు ఎకరాల



స్థలాన్ని గతంలోనే కేటాయించినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం కోసం వెంటనే చర్యలు చేపట్టి కార్యరూపణ దాల్చాలని కోరారు.

# పెన్‌పహాడ్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

పెన్‌పహాడ్ మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28 నుండి జరుగు సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయ జిల్లా కమిటీ సబ్యులు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని లింగాల, దూపాడ్, ముకుందపురం చీదేళ్ల, మల్కాపురం భక్తాల పురం, దర్మపురం గ్రామంలో మధ్యాహ్న భోజన కార్మికుల కలిసి వారి సమస్యలు తెలుసుకొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయలు వేతనం ఇస్తానని వారికి గుర్తింపు కార్డులు ఇస్తానని చెప్పినటువంటి రాష్ట్ర ప్రభుత్వం నేటికి అమలు కాకపోవడంతో కార్మికులు 28 నుండి సమ్మెలోకి పోతున్నారు. కావున ప్రబుత్వం వెంటనే స్పందించి కార్మికుల డిమాండ్లను ప ్రిష్క రించాలని ఆయన ప్రభు త్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యా హ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటమ్మ, దనలక్ష్మీ, రంగమ్మ, సునీత, మన్నెమ్మ, పద్మ, మానస, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తు ల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.



## మంత్రి సహకారంతోనే మండల అభివృది

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి ు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకా రంతోనే మండల అభివృద్ధి చెందిందని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో తన అద్యక్షతన నిర్వహించిన మం డల సర్వసభ్య సమా వేశంలో పాల్గొని మాట్లా డారు. ఒక విజన్ ప్రకారం పనిచే స్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి అని కొనియాడారు. గ్రామాల్లోని వివిధ సమస్యలను ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సభ దృష్టికి తీసుకురాగా ఆ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ఈ నెల 29న మండల సర్వసభ్య సమావేశం

**మఠంపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

మండల అభివృద్ధిపై ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపిడివో జానకిరాములు మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఆలేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



: తెలంగాణ సాయుధ పోరాటంలో దిరవనీత చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రం వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## గణనాధుడి కృప అందరిపై ఉండాలి

**ఆలేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

గణనాథుడి కృప అందరిపై ఉండి ఆనందంగా ఉండాలని తిమ్మయ్య అక్షయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మున్సిపల్ పరిధిలో 2వ వార్డులో గణపతి నవరాత్రులు పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అల్లుడు అక్షయ్‌రెడ్డి హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంబోత్సవం చేశారు. గణేస్ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా లతో ఘనంగా సత్కరించారు.



# సూర్యాపేట వార్త

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని బీజేపీ రాష్ట్ర ఉపాద్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిదిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో స్వయంకృషి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండలం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అద్యక్షులు పోకల రాములు, మండల ఇంచార్జి పోగల వెంకటేశ్వర్లు, నాయకులు తూముల సాయి, సుందరి రామారావు, ఎగ్గడి రాంప్రసాద్, నన్నపంగు మట్టయ్య, పొడపంగి సైదులు, తండు ఎల్లయ్య, నిర్వాహకులు ఇసుకపల్లి రవి, ఎగ్గిడి మదు, వర్మ తండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి పాలాభిషేకం

**ఆలేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం సర్వేనెంబర్ 1026లో ఒక ఎకరం 10 గంటలు ప్రభుత్వ ఆధేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి చిత్రపటానికి జర్నలిస్టులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్థలము కేటాయించినందుకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బీర్ల ఐలయ్య

**ఆలేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు ఆలేరు పట్టణ కేంద్రంలో స్తానిక తాసిల్దార్ కార్యాలయం ముందు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్, ఎగ్గిడి మల్లయ్య, నీలం వెంకట స్వామి, బీదని బాస్కర్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, ప్రభాతవార్త :

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారు చేస్తున్న సమ్మెకు ఆలేరు మండల కేంద్రంలో, తుర్కపల్లి మండల కేంద్రంలో, తుర్కపల్లి, బొమ్మలరామారం మండల కేంద్రాల్లో మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్, ఐఎస్ఐ సదుపాయం కల్పించాలని కోరారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూడీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ టీచర్‌లకు రూ.10లక్షలు ,హెల్పర్‌లకు, రూ.5లక్షలు చెల్లించాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, 60 సంవత్సరాలు దాడిన అంగన్‌వాడీ ఉద్యోగులు, వాలంటీరీ రిటైర్మెంట్ కోరితే బెన్‌ఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని, ప్రభుత్వం డిమాండ్ చేస్తూ వారికి నిరసన ఖర్చుల నిమిత్తం రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, మాజీ జిల్లా



అధ్యక్షుడు (ఎస్టీ సెల్) ధనవత్ భాస్కర్‌నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పట్టు నాయక్, మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్ సుధాకర్‌నాయక్, ఎస్సీ ఎల్ అధ్యక్షుడు రఘు, బీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు బాలుయాదవ్, గ్రామ అధ్యక్షులు, గ్రామ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గం గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామం నుండి యువజన కాంగ్రెస్ నాయకలు, ఎంఎస్ఎఫ్ గుండాల మండల అధ్యక్షులు కందుకూరి చందు నాయకత్వంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆయా పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గుండాల మండలం వంగల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి వానిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు పెద్ద పడిశాల గ్రామం నుండి కందుకూరు చందు యువజన



కాంగ్రెస్ నాయకులు, ఎండి.అష్రాఫ్, మైనార్టీ సెల్ కాంగ్రె3స్ నాయకులు, గొల్లగూడెం గ్రామం నుండి కసరబోయిన బాల నర్సయ్య యాదవ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్, ఆవుల మల్లేష్ కాంగ్రెస్ నాయకులు, వంగాల గ్రామం నుండి చిప్పలపల్లి సోమనర్సయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్పలపల్లి బిక్షం కాంగ్రెస్. ఈ కార్యక్రమంలో ఎండి.ఖలీల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గుండాల పి.నరేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుర్కపల్లి బి.సుశీల రవీందర్ నాయక్, ఎంపీపీ తుర్కపల్లి, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించని బిఆర్ఎస్ ప్రభుత్వం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ సమ్మెకు మంగళవారం పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజడి కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించి, సమ్మె విరమింపజేయాలని, ఎన్నో ఉద్యమాలతోటి త్యాగాల తోటి పోరాడి సాధించుకున్న తెలంగాణలో సమ్మె చేయని కార్మికులు లేరని, వారి ఒక్క సమస్యల కూడా పరిష్కరించేలని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నింఆచరు. గత 16 రోజులుగా అంగన్వాడీ వర్కర్లు సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసినటుటగా వ్యవహరిస్తుంది తప్ప సమస్య పరిష్కారం కోసం కృషి చేసే విధానాన్ని అవలంబించడం లేదని వారు అన్నారు. వారితో తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలను పరిషన్కరించాలని, లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అంగన్వాడీ వర్కర్ల సమ్మెకు ప్రగతిశీల యువజన



సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తూ వారి పోరాటంలో భాగం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ పట్టణ కార్యదర్శి పడాల శివ, పి.సతీష్, రాచకొండ ఉదయ్, అంగన్వాడీ వర్కర్లు కసిరెడ్డి సునంద, ఆడెపు వసంత, సువర్ణ, సునీత, పావని, జంగమ్మ, సుజాత, పారిజాత, ఆర్.ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గతంలో 34 రోజుల సమ్మె సందర్భంగా హామీ ఇచ్చినా మాటలను అమలు చేయకపోవడంలో ప్రభుత్వం విఫలమైందని, దాన్ని నిరసిస్తూ గ్రామపంచాయతీ కార్మికులు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, అక్టోబర్ 2వ తేదీ నుండి తిరిగి సమ్మెలోకి వెళ్తున్నట్లు బుధవారం పోచంపల్లి ఎంపీడీఓకకి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, గ్రామపంచచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ చాంద్ పాషా, కొమ్ము లింగస్వామి అన్నారు. మంగళవారం సమ్మె నోటీసును ఎంపీడీఓకి ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. గతంలో 34 రోజుల సందర్భంగా సమ్మె శాంతియుతంగా చేసామని, ఇప్పుడు సమ్మె ఆందోళనలు ఎక్కువ నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అక్టోబర్ రెండవ తేదీ నుండి జరిగే సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేసి, కార్మికుల హక్కులను సాధించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు సిరిపంగి యాదగిరి, కొండ మడుగు ఉపేందర్ పాల్గొన్నారు

## యాద్రాద్రి భువనగిరి




# యాదాద్రీషుని కోవెలలో నిర్వహించే నిత్యాన్నదానానికి మాజీ జడ్పీఛైర్మన్ విరాళం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని మంగళవారం మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి రూ.2,01,116ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

# చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన ఎంపీపీ సుశీలరవీందర్‌నాయక్

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంపీపీ భూక్యాసుల రవీందర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, దత్తాయిపల్లి ఎంపీటీసీ గద్దె కరుణాకర్, రుస్తాపూర్ ఎంపీటీసీ మోహన్‌బాబు, మోతీరం, తండా సర్పంచ్ బిచ్చునాయక్, మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు, ఆలేరు యువజన విభాగం ఉపాధ్యక్షుడు పనగట్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మహాదేవుని భానుప్రకాష్, కార్యదర్శి సిద్దేంకి మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, రాసాల ఐలేష్, బీఆర్ఎస్ మండల యూత్ జనరల్ సెక్రటరి పగిడిపల్లి నరేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి రఘు, భిక్షపతి, యూత్ నాయకులు సీత రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొన్ని వ్యక్తి మృతి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్కుక్ మండలం కరకపట్ల గ్రామానికి చెందిన ఉడుత చెన్నమల్లు (45) ద్విచక్రవాహనంపై భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి వస్తుండగా వాసాలమర్రి గ్రామ సమీపంలో గుర్తు తెలియని



వాహనం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కొరకు అక్కడ నుండి హైద్రాబాద్ హస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘువేందర్‌గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలుపు కోసం మోటార్ సైకిల్ ర్యాలీ

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం నేరేడుచర్లలో బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అన్ని ప్రధాన వీధుల్లో బిఆర్ఎస్ యూత్ నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మోటార్ సైకిల్‌పై జై సైదన్న నినాదాలు చేస్తూ ప్రదర్శనగా స్థానిక ప్రధాన కూడలి వద్దకు చేరుకొని చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పోకబత్తిని రాజేష్, ప్రధాన కార్యదరి ్శ షేక్ ఇస్తియాక్‌లు మాట్లాడుతూ సైదన్న గెలుపే ధ్యేయంగా భారీ మెజార్టీదిశగా ప్రతి యూత్ నాయకులు కృషి చేయాలని, హుజూర్‌నగర్ అభివృద్ధి కోసం సైదన్న చేసిన కృషిని ప్రజలలోకి తీసుకెళ్లి ఆయా వార్డుల్లో ఎలాంటి సమస్య ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్నికల ఇంచార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,



మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గు ర్రం మార ్కండేయ, మత్స్యశాఖ చైర్మన్ యామిని వీరయ్య, కౌన్సిలర్లు అలక సరిత సైదిరెడ్డి, అమరారపు లలిత భరత్‌కుమార్, వేమూరి నాగవేణి నారాయణ, ఎస్‌కె.భాషా, ప్రదాన కార్యదరి ్శ చిత్తలూరి పెద సైదులు, అధికార ప్రతినిధి ఇంజమూరి మల్ల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, కొణతం ఆదిరెడ్డి, కుంకు శ్రీను, ఇంజమూరి రాములు, యూత్ అధ ్యక్షులు, కార్యదర్శులు, కమిటి సభ్యులు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లా అంశం అన్ని పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ఏరా ్పటు చేస్తామని ఏ పార్టీ అయితే ముందుకొస్తుందో ప్రజలంతా ఆ పార్టీకే ఓటు వేయాలని బిసి సంక్షేమసంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ కేవలం 9 మండలాలు ఉన్న సిరిసిల్లను, ములుగును, నారాయణఖేడ్‌ను జిల్లాలుగా చేసిన ప్రభుత్వం హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్‌తో కలిపి 17 మండలాలు ఉన్నాయని అందువలన జిల్లాగా మార్చాలని, ఇప్పటికే 33 మండలాలతో నల్లగొండ జిల్లా తెలంగాణలోనే అతిపెద్ద జిల్లాగా ఏర్పడి ఉన్నదని, అందులో నుంచి 10 మండలాలు వేరు చేస్తే ఇంకా 23 మండలాలు నల్లగొండ జిల్లాకు మిగిలే ఉంటాయని, ఆసియా ఖండంలోనే అతి ఎక్కువ రైస్ మిల్లులతో పాటు సిమెంట్ ఫ్యాక్టరీలు, కృష్ణా పరివాహక ప్రాంతం కావడం, రైలు సౌకర్యం ప్రజలకు అందుబాటులో ఉన ్నందున జిల్లాగా ఏర్పడితే అవంతీపురం ప్రస్తుత సంతలో అని ్న ప్రభుత్వ సొంత భవనాలు నిర ్మించేందుకు కావలసినంత స్థలం ఉందని, అటు సాగర్ నియోజకవర్గానికి, ఇటు హుజూర్‌నగర్ నియో కవర్గానికి మద్యలో మిరా ్యలగూ జిల్లా అయితే అందరికీ అందుబాటులో ఉంటుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ మాజీ



ఎమ్మె ల్యే జూలకంటి రంగారెడ్డి, ప్రస్తుత ఎమె ్మల్యేలు భాస్కర్‌రావు, శానంపూడి సైదిరెడ్డిలు నల్లగొండ పార్ల్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపిస్తే ఖచ్చితంగా జిల్లాగా ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 27న మిర్యాలగూడలో తలపెట్టిన బంద్ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 24వ వార్డులో గణపతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆ వార్డు ఇంచార్జ్ యడ్ల విజయ్ ఆధ్వర్యంలో మహా అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి పాల్గొని గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు చేసినఅనంతరం మహా అన్నదానం ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మహా అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. మహా అన్నదాన కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి అన ్న ప్రసాదాన్ని



సీ ్వకరించారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్ము శ్రీను, జక్కుల శంభయ ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, కెఎల్ఎన్.రావు, గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, దాసా నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణ, మధిర ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ అనంత శేఖర్, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద కొనసాగుతున్న పూజలు

*మఠంపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద భక్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్య క్రమాల్లో పాల్గొని స్వామివారినిదర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. జిఎస్.రెడ్డి కాలనీ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భకు ్తలు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ మండపాల వద్ద పూజా కార్యక్రమాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. పూజల అనంతరం సాయంత్రం గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు ఏర్పాటు చేయడంతో తిలకించేందకు భక్తులు పెద్ద సంఖ్యలో మండపాల వద్దకు చేరుకుంటున్నారు. 8 రోజులుగా మండపాల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఆవరణలో స్వచ్చతా సేవా కార్య క్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల వైద్యాధికారి డాక్టర్ సనమాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి




ఒక్కరి బాధ్యత అనే భావనను బలోపేతం చేయడమే లక్ష్య ంగా స్వచ్చతా సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పారిశుద్ధ్యం, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉన ్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగు ్య, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని, ఇంటి చుట్టుపక ్కల కుండలు, టైర్లు, జాడీలు, డిస్పోజల్ గ్లాస్‌లు లేకుండా చూడాలని, వారానికి ఒకరోజు డ్రైడే పాటించి నీటి తొట్లు, డ్రమ్ములు, ఓవర్ హెడ్ టా ్యంక్‌లను కడిగి ఆరబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రశాంత్, మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సిహెచ్‌వో పద ్మ, పిహెఎన్ నూర్జ్ హాన్ బేగం, ఎల్‌టి రమేష్, మున్సిపల్ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆంజనేయస్వామి వారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక వాసవిభవన్ ఆవరణలో మంగళవారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆంజనేయస్వామివారికి, సీతారాముల వారికి సహస్రనామ అర్చనలు ఘనంగా జరిగాయి. కల్వల రామారావు అరుణ, రాచమడుగు సాంబశివరావు



ఇందిర, కొప్పురావూరి సుబ్రహ్మణ ్యం శైలజ, రాచమడుగు రాఘవయ్య భాగ్యలక్ష్మి దంపతులు పీటలపై ఆశీనులు కాగా గణపతిస్వామివారికి, శ్రీవాసవిమాత అమ ్మవారికి అష్ట్టోత్తర శతనామ అర్చనలు, అభిషేకములు, విశేష పూజలు సుదర్శనం ప్రసాదాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో మధ్యాహ్నా భోజన కార్మికుల మండలస్థాయి సమావేశంలో సిఐటియు జిల్లా బాధ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వ ట్టెపు సైదులు మాట్లాడుతూ మధ్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెంచిన వేతనాల బడ్జెట్‌ను వెంటనే విడుద ల చేయాలని కోరుతూ ఈనెల 28 నుంచి నిర్వహించే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల విద్యాధికారులకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాలలో మధ్యాహ్నా భోజన కార్మికులంతా పాల్గొన్నారు.

# గణపతి మహా అన్నదానాలకు విశేష స్పందన

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్ మున్సిపాల్టీ రహదారిలోని ఉత ్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్య క్రమాలకు విశేష స్పందన లభించింది. ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ పరమేష్ ప్రారంభించారు. ఎస్ఆర్‌కె గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్, ఎస్ఆర్‌కె.రెసిడెన్సి కమిటి అధ్యక్షుడు భువనగిరి అంజయ్య, కమిటి సభ్యులు సుంకర క్రాంతికుమార్, రాచకొండ శ్రీనివాసరావు, అరిబండి కిరణ్‌కుమార్, రావులపల్లి రోశయ్య, కొత్త లక్ష్మణ్, రాసంశెట్టి రాంబాబు, ఈగాశ్రీనివాసరావు, ఒరుగంటి భాస్కర్, నీలా శ్రీనివాస్, శ్రీరాం సత్యనారాయణ, అరబండి వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, రామోజీ, వీరయ్య, మున్సిపాల్టీ రహదారిలో గణపతి అన్నదానం నిర్వాహకులు కట్ట గణేష్, లింగస్వామి, వీరారెడ్డి, కొణతం నాగిరెడ్డి, శ్రీకాంత్, సాయి, మధు, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, రామ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

*జాజిరెడ్డిగూడెం 26 (ప్రభాతవార్త)*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల గ్రంథాలయ చైర్మెన్ పంది యుగేందర్, ఎంపిటిసి గీతా సురేష్, సీనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌసిద్దీన్, ఈశ్వరి, భాస్కర్‌రెడ్డి,



వెంకన్న, కంప్యూటర్ ఆపరేటర్లు సుధీర్‌రెడ్డి, సంతోష్, నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

*జాజిరెడ్డిగూడెం 26 (ప్రభాతవార్త)*

జాజిరెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన రామరాజు లక్ష్మి రాఘవ కళ్యాణ మండపం, సబ్ మార్కెట్ యార్డ్ వద్ద ప్రభుత్వ సలహాదారు రామరాజు విద్యాసాగర్‌రావు విగ్రహ ప్రాంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. మంత్రులు దేవాలయానికి వస్తున్న నేపథ్యంలో ఆలయ అర్చకులు, ఆలయ




కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉపేందర్, దేవాలయ చైర్మెన్ విద్యాసాగర్, సర్పంచ్‌లు సునిత రామలింగయ్య, ఉషారాణి నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు

*జాజిరెడ్డిగూడెం 26 (ప్రభాతవార్త)*

వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు అర్వపల్లిలో చాకలి ఐలమ్మ అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు లింగంపల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఇస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డిని గడీల నుండి తరిమిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె స్ఫూర్తిని మహిళ లోకం రాబోయే తరాలకు తెలియజేయాలని కోరారు. ఆమె పుట్టి పెరిగిన



జిల్లా జనగాం జిల్లాకు చాకలి ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జి వీరపాపయ్య, న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు శంకర్, రజక అధ్యయన వేదిక నాయకులు సత్యనారాయణ, సత్తయ్య, ప్రవీణ్, ఉపేందర్, లింగరాజు, మధుకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోతన గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణీ

*తిరుమలగిరి 26 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రెండు కోడే దూడలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నెముక అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతులకు పశు సంపదను అందించాలని గోవులను పంచామని తెలిపారు. గోవుల నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకొని అధిక దిగుబడులు పొందవచ్చునని అన్నారు. ఫెస్టిసైడ్స్ మందులు వాడడం వలన భూసారం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలలు



తయారవుతాయని చెప్పారు. రైతులు పశువులను పెంచుకోవడానికి ఉన్నట్లయితే మేము అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దుర్గం రోజా, శ్రీధర్, గ్రామ సర్పంచ్ వీరయ్య, సిద్ది సముద్రం సర్పంచ్ రవిందర్, వార్డు మెంబర్ గోశాల ప్రతినిధులు దేవేందర్‌నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ఘనంగా కుంకుమార్చన నివేదన

*త్రిపురారం,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో మంగళవారం మహిళలు గణనాధుడికి కుంకుమార్చన సేవలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు జీడికంటి సురేంద్రరాజు వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లోకకళ్యార్థం సర్వమానవాళి సౌభాగ్యత్వం కోసం ఎలాంటి విఘ్నాలు కలుగకుండా చూడాలని కోరారు. ఆరున అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనావత్ కవిత,నాగలక్ష్మి, సరిత, లక్ష్మి, నాగమణి, తదితరులు ఉన్నారు.



## మాలిపురంలో జ్వరం సర్వే

*తిరుమలగిరి 26 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలో డెంగ్యూ కేసు నిర్ధారైన ఇంటికి డాక్టర్ మల్లెల వందన ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి జ్వరం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారానికి ఒకసారి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను మున్సిపాలిటీ సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, డాక్టర్ సమతరాణి, లలిత, ఖదీర్, నర్సింహరెడ్డి, విజయ్, మాధవి, వార్డు ఆఫీసర్, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త



## ఫిక్స్డ్ వేతనం అందించాలని ఆశా కార్యకర్తల సమ్మె

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):*



మండలంలోని ఆశ కార్యకర్తల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్డ్ వేతనం 21 వేలు అందించాలని సోమవారం నిరవేదిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు నకిరేకంటి కవిత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని అర్హులైన వారికి ఏఎన్ఎం జీఎన్ఎం ప్రమోషన్లను కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్య బీమా వర్తింపజేయాలని పే కమిటీని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గోవర్దనమ్మ, సుమలత, నాగలక్ష్మి, సుజాత, కనకమ్మ, ఇందిరా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):*



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని, టీచర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, అధికారుల వేదింపులు ఆపాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. సీఐటీయు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరవధిక సమ్మెకు కేవీపీఎస్ తరపున సంఘీబావం తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యేంతవరకు సీఐటీ ఆధ్వర్యంలో సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ రణపంగ కృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు బొలిశెట్టి బాస్కరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):*

అన్ని దానాలోకెల్ల అన్నదానం గొప్పది సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ యూత్ వద్ద విగ్రహ దాతలు గాంధీ నగర్ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక జానయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాతలుగా భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి లు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఉత్సాహ కమిటీ సభ్యులు వారికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి బావం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, శ్రీశైలం, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, మామిడి ఉదయ్, గొర్ల అంజయ్య, మలిగిరెడ్డి సంజీవరెడ్డి, భైరెడ్డి రాంరెడ్డి, సామ రంగారెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, కారింగుల రాజు, గండికోట జానీ, శేఖర్, శరత్, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశాలకు కనీస వేతనం చెల్లించాలి : తుమ్మల

కట్టంగూర్,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

వైద్య,ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌కు 18 వేల ఫిక్స్‌ వేతనం అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల రెండవరోజు సమ్మె సందర్భంగా కట్టంగూరు యంపిడివో ముందు 2వ రోజు నిరవధిసమ్మెకు హాజరై వీరారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు,రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం. ఆన్లైన్ పనిచేయడం. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. వీటితోపాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ వేతన నిర్ణయం చేయకపోవడం వలన



ఆశా వర్కర్లు అన్యానికి గురవుతున్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చెవుగోని ధనలక్ష్మి, రేణుక,నాయకురాలు పార్వతమ్మ ,రేణుక, గాజుల శ్రీదేవి,భారతి,సుజాత,సంధ్య,అనిత,శోభ మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న అంజయ్య పాల్గొన్నారు.

# టస్మా మండల కమిటి ఏకగ్రీవ ఎన్నిక

## - జిల్లా అధ్యక్షులు ముక్కామల రాంమోహన్

మునుగోడు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మండలపరిధిలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (టస్మా) కమిటి మండల అధ్యక్షునిగా జోసఫ్, ప్రధాన కార్యదర్శిగా నాతి సైదులు, కోశాధికారిగా కె.చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులుగా జగన్‌మోహన్‌రెడ్డిలను మంగళవారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల రాంమోహన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి సత్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎ.శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాసిన జానారెడ్డి, చర్లపల్లి గణేస్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవరాత్రి పూజలు

కట్టంగూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలను ఎనిమిదవరోజు భక్తులు ఘనంగా నిర్వహించారు. వినాయక మండపాల వద్ద వివిధ కార్యక్రమాలను జరిపారు. ఎక్కడ చూసినా.. మండపాలను అత్యంత ఆకర్షణీయంగా తీర్చి దిద్దారు. వివిధ మండపాలలో విభిన్న రూపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు. భక్తుల విశేష పూజలు అందుకుంటున్నాడు. గణనాథుడికి ప్రత్యేక పూజలుచేసి..పాడిపంటలతో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. మండలకేంద్రంలోని రాంనగర్‌లో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద కట్టంగూర్ ఎస్ఐ దూది రాజు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సోమగాని రామకృష్ణగౌడ్, యర్కల శశిధర్, నిమ్మల ఉపేందర్, నిమ్మల యాదయ్య, యర్కల శంకర్, రాంనగర్ యూత్ పాల్గొన్నారు.

**మండలవ్యాప్తంగా...**ఈసందర్భంగా మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన



అన్నదాన కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులుతోపాటు మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. గ్రామ పెద్దలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ప్రజ లకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని పాడి పంటలతో రాష్ట్రం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఎంపిపి, జడ్పీటిసిలు తెలిపారు.

# 'గ్రూప్-I ప్రిలిమ్స్ రద్దు ప్రభుత్వ వైఫల్యమే

## డీసీసీ నాయకుడు బత్తుల మల్లేశం గౌడ్

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడానికి ప్రభుత్వం, టీఎస్ పీఎస్సీ నిరక్ష్యమే కారణమని మధుయాష్కి యువసేన రాష్ట్ర కన్వీనర్, డీసీసీ నాయకుడు బత్తుల మల్లేశంగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోకుండానే పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒక్కసారి పేపర్ లీకేజీతో పరీక్ష రద్దు చేయడంతో అభ్యర్థులు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని రెండోసారి పరీక్ష రద్దు అయ్యి మళ్లీ అదే పరిస్థితి పునరావృతం కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే పరీక్ష మళ్ళీ రద్దయిందని చెప్పారు. ప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేసే ఉద్దేశం లేక ఎన్నికల ముందు ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి, నష్టపోయిన అభ్యర్థులకు ప్రభుత్వం రూ. లక్ష పరిహారం చెల్లించాలన్నారు. నియామకాలను ప్రభుత్వం తక్షణమే పారదర్శకంగా జరపాలని, రాబోయే రోజుల్లో నిర్వహించే పోటీ పరీక్షల్లో తప్పిదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలమ్మగూడెంనకు చెందిన మండల మంజుల అనారోగ్యానికి గురికావడంతో ఆమె కుటింబికులు తక్షణమే జడ్పీటిసి తరాల బలరామ్ ద్వారా ఎమ్మెల్యే చిరుమర్తిని సంప్రదించారు. దీంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చిరుమర్తి మంజులకు సిఎం సహాయనిధి ద్వారా రూ.2.5లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి కుటుంబసభ్యులకు అంద



జేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి,పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను పాల్గొన్నారు.

# యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

పెద్దవూర, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మహా అన్నదానం కార్యక్రమంను జానపాటి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండె విష్ణుప్రియ సైదులు యాదవ్, ఉపసర్పంచ్ పగడాల గోపమ్మవెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జానపాటి శ్రీనివాస్, జానపాటి సాంబయ్య, గుంటుక రాంరెడ్డి, జనార్ధన్, నక్క కోటేష్, వంశీ, కోటేష్, శంకర్, నక్క ముత్యాలు, గోవింద్‌రెడ్డి, జూపల్లి సైదులు, కంచాని సాంబయ్య , మేకల కోటేష్, ప్రుదిని, సురేందర్, సాంబయ్య, మదు, సంతోష్, రాము, కొండల్, వార్డు సభ్యులుపాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

కొండమల్లేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

గణేష్ నిమజ్జనంలో పాల్గొనే వారు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మాట్లాడుతు వినాయకునికి నిమజ్జనం చేసేవారు వాహన ములలో ఆయుధాలు, టపాకాయలు, మండే స్వభావం కలిగి పదార్థాలు (పెట్రోల్, డీజిల్) లాంటివి పెట్టవద్దన్నారు. నిమజ్జనాని ఉపయోగించి వాహనల, డ్రైవర్ల పూర్తి వివరాలు పోలీసులకు తెలియజేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద, ఊరేగింపులలో ఎలాంటి బాణాసంచాలు పేల్చ కూడదన్నారు. నిమజ్జనంలో పాల్గొనే వారు మత్తు పదార్థాలు, కర్రలు, తల్వార్లు, కత్తులు మరే ఇతర మరణాయుధాలు కలిగి ఉండకూడదు, ఊరేగింపులు ఎర్రరంగు, కుంకుమ, గులాల్ మొదలైనవి దారినపోయే వారిపై చల్లకూడదు, ఊరేగింపులో డి జె లు వినియోగించ వద్దని సూచించారు. ఎలాంటి వదంతులను నమ్మకూడదని, ఏదైన సమాచారం తెలిసిన అసత్య ప్రచారాలు చేసిన అలాంటి వ్యక్తుల వివరాలను డయాల్ 100 ద్వార పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. దీంతో పాటు గణేష్ నిమజ్జనం చేసే సమయంలో పోలీసుల నిబంధనలు తప్పుకుండా పాటిస్తూ నీళ్లలో ఎక్కువ లోతులో వెళ్లకుండా పెద్దవారు మాత్రమే వెళ్లి నీళ్ల వద్దున గణేష్ నిమజ్జనం చేయాలని సూచించారు.

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మండల కోఆర్డినేటర్‌గా నీలకంఠం రాజు

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చిట్యాల మండల కోఆర్డినేటర్‌గా మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నీలకంఠం రాజు ప్రజాపతి నియ మితు లయ్యారు. హైదరాబాద్ ఉప్పల్‌లోని జయచంద్ర గార్డెన్స్‌లో నిర్వహించిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తృతీయ వార్షిక ఉత్సవాలలో ఆట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి మంగళవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నీలకంఠం రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద కుమ్మరి కులానికి చెందిన కుటుంబాలకు శాలివాహన వెల్ఫేర్ ట్రస్టు ద్వారా విద్య, ఆరోగ్య, వివాహ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందిస్తుందని తెలిపారు. నిరుపేద కుమ్మరి కులస్తులందరూ ట్రస్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ దసారం రాజు ప్రజాపతి, ట్రస్ట్ చేరికల కమిటీ చైర్మన్ రవీందర్ ప్రజాపతి, ట్రస్ట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ అరూరి శ్రీశైలం ప్రజాపతి, మురళి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణపతి హోమం

చండూరు,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం 9వ రోజు సందర్భంగా మున్సిపల చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న దంపతులు స్వగృహంలో గణపతి హోమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండూరు పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు చిరువెల్లి ప్రవీణ్‌శర్మ,చెరుపల్లి అజయ్ శర్మ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి జాబ్ మేళాకు విశేషస్పందన

**4000 మంది అభ్యర్థులు హాజరు**

**టెక్నాలజీపై ఉచిత శిక్షణ**

**మంత్రి జగదీష్‌రెడ్డి**




జాబ్‌మేళాలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త సూర్యాపేట :సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 2న ప్రారంభం కానున్న ఐటి హబ్‌లో ఉద్యోగాల భర్తీకి గాను మంగళవారం తెలంగాణ అకాడమి ఆఫ్ స్కిల్ అండ్‌నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా 4000 మంది అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొన్నారు. 15 కంపెనీలకు చెందిన నిర్వాహకులు హాజరయ్యారు. మూడు రౌండ్ల పద్ధతిన ఇంటర్వ్యూలు నిర్వహించారు. వచ్చే నెల 2న ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు హబ్‌ను ప్రారంభించనున్నారు. అదే రోజున నియామకపత్రాలు అందచేయనున్నారు. వివిధ విభాగాల్లో పరీక్షలు నిర్వహించి నియామకప్రక్రియను ప్రారంభించారు. ఎంపికలో ఐటి కంపెనీలు మూడంచెల విధానాన్ని అమలు చేయనుంది. తొలి దశలో 200 మందిని ఎంపిక చేస్తారు. ఉద్యోగాలకు బిటెక్, ఎంబిఎ, డిగ్రీ పూర్తి చేసిన వారు పోటీ పడ్డారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరుకావడంతో జాబ్‌మేళా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా మంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం భోజనం, మౌలిక వసతులు కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల వద్ద ఉండి ఉద్యోగం సాధించాలనే ఉద్దేశంతో జాబ్‌మేళాకు వేలాదిగా యువత తరలిరావడం సంతోషదాయకమన్నారు. ఉద్యోగాలు రానివారు నిరాశ చెందాల్సిన పనిలేదన్నారు. బిటెక్ చదివిన యువతకు టెక్నాలజి కమ్యూనికేషన్స్‌పై ఉచిత శిక్షణ ఇచ్చి ఐటి రంగంలో ఉన్నత ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో 5000 ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యంగా సూర్యాపేట ఐటి హబ్‌ను తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తెలిపారు. ఏడు మాసాలుగా మంత్రి చేస్తున్న ప్రయత్నం ఫలించింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి, జడ్‌పిటిసి బిక్షం, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి, సిపిఒ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, ఆర్డీఒ వీరబ్రహ్మాచారి, సిఈఒ ఐటి ఇన్వెస్ట్‌మెంట్స్ విజయ్ రంగనేని, ఐటి అధికారులు నవీన్, మనీందర్‌రెడ్డి, సరిత, టాస్క్ డైరెక్టర్ ప్రదీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థుల దృశ్యం

## ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం కావాలి



ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి

ప్రభాతవార్త సూర్యాపేట : హక్కుల సాధనకై వీరోచిత పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అధిగమించాలన్నారు. కెసిఆర్ హయాంలోనే తెలంగాణ పోరాటయోధులకు సముచిత గౌరవం దక్కిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బడుగు, బలహీనవర్గాల హక్కులకై పోరు సల్పిన ఐలమ్మ ఆమె తెగువకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణమ్మ, జడ్‌పిటిసి బిక్షం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో

# తుంగతుర్తికి మహర్దశ

**వంద పడకల ఆసుపత్రి ఏర్పాటులో ఎమ్మెల్యే విశేష కృషి**

**నెరవేరనున్న మూడు దశాబ్దాల కల**

**ఆరు మండలాల ప్రజలకు అందనున్న వైద్య సేవలు**

**అందుబాటులోకి డయాలసిస్, వివిధ రకాల పరీక్షలు**




తుంగతుర్తి 26 ప్రభాతవార్త : తుంతుర్తి నియోజకవర్గం అనగానే విద్య వైద్య రంగాల్లో వెనకబడి ఉంది అనే పేరు ఉండేది. కానీ నేడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కృషి వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది. దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుండడంతో తుంగతుర్తి కల సాకారమైంది. గతంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీతో ఈ నెల 29న నియోజకవర్గం కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాట్లకు ముహూర్తం ఖరారైంది. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 45 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి 100 పడకల ఆసుపత్రి ఏర్పాటులో ఎమ్మెల్యే విశేష కృషి చేసి పట్టుబట్టి సాధించారు. గడిచిన మూడు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో లేక సుదూర ప్రాంతమైన ఖమ్మం, సూర్యాపేటకు పరుగులు తీయాల్సి వచ్చేది. గడిచిన 30 సంవత్సరాల నుండి మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం సరైన సిబ్బంది లేక అరకొర వసతులతో వైద్య సేవలు అందేవి. ముఖ్యంగా చిన్న జ్వరం వచ్చిన ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ముఖ్యంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రసవం కోసం సుదూర ప్రాంతమైన సూర్యాపేటకు వెళ్లి ప్రైవేట్ హాస్పటల్‌ను ఆశ్రయించాల్సి రావడంతో వ్యయ ప్రయాసాలకు గురికావాల్సి వచ్చేది. గతంలో ఈ ప్రాంతంలో ఏదైన ప్రమాదానికి గురైన క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యాపేటకు తరలించాల్సిన పరిస్థితి ఉంది. దీంతో చాలా మంది మార్గ మధ్యలోనే చికిత్స అందకుండానే మరణించే పరిస్థితి ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని గతంలో హామీ ఇచ్చారు. దీంతో ఆయన వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ అధికారులతో పాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో పలు దఫాలుగా చర్చలు జరిపి మారుమూల ప్రాంతమైన తుంగతుర్తికి వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు అవసరమని ప్రజల సమస్యలను విన్నవించారు. అంతేగాక అసెంబ్లీలో సైతం ఈ విషయంపై మాట్లాడారు. దీంతో 45 కోట్ల నిధులతో ఈ నెల 29న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి వంద పడకల ఆసుపత్రి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతమున్న సామాజిక ఆరోగ్య కేంద్రం ఏరియా ఆసుపత్రిగా మారితే నియోజకవర్గం లోని నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, నాగారం, తిరుమలగిరి, అర్వపల్లి మండలాల్లో ఉన్న పేద ప్రజలకు వైద్య సదుపాయం అందుబాటులో రానుంది. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో 10కి పైగా పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి అందులో డాక్టర్లను కూడా నియమించేందుకు కసరత్తులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 100 పడకల ఆసుపత్రి ఏర్పాటయితే 8 విభాగాల్లో ప్రత్యేక డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు రోగులకు సేవలతో పాటు అందులో పేద ప్రజలకు 50 పైగా రక్త పరీక్షలు చేయడం కోసం తెలంగాణ డయాగ్నటి సెంటర్ ఏర్పాటు కానుంది. ఎక్స్ రే, సిటి స్కాన్, డయాలసిస్ సెంటర్ వంటి అధునాతన యంత్రాలు రోగుల కోసం అందుబాటులోకి రానుందని అధికారులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం వంద పడకల ఆసుపత్రిగా మారుతున్నందు వల్ల ఈ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో రానుండడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ :** తాను ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చానని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి గావించి వైద్య సేవలు తీసుకోచ్చేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ప్రేమ చూపించి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం పట్ల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## వరి ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలి: అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: వానాకాలం 2023 24 సీజన్‌కు వరిధాన్యం కొనుగోలుకు ఆయా శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్



చాంబర్‌లో వచ్చేవానాకాలం 2023 24 సీజన్ వరి ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులను రైస్ మిల్లర్లతో చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023 24 సీజన్‌లో సుమారు 6లక్షల 75వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా అని తెలిపారు. జిల్లాలో 274 కొనుగోలు కేంద్రాలు, ఐకెపి, పిఎసిఎస్ ద్వారా ఏర్పాటుకు ప్రాథమికంగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతుల నుండి ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2203 రూపాయలు సాధారణ రకం క్వింటాలుకు రూ.2183 మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ తేమ శాతం పరిశీలన తూనికలు, కొలతలు శాఖ తూకం యంత్రాలపై స్టాంపింగ్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు సియంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డియం.నాగేశ్వర్‌రావు, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బాబీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.